# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | గురువారం | 14-08-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:144 | పేజీలు: 4 | వెల: రూ.1/-


### ఐసీసీ ర్యాంకింగ్స్...

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు తమ ఆధిపత్యాన్ని మరోసారి చాటుకున్నారు. ముఖ్యంగా వన్డే బ్యాటింగ్ జాబితాలో టాప్-5 స్థానాల్లో ముగ్గురు టీమిండియా ఆటగాళ్లే ఉండటం విశేషం. భారత యువ సంచలనం శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, కెప్టెన్ రోహిత్ శర్మ రెండో స్థానానికి ఎగబాకాడు.

### టాప్-5లో ముగ్గురు మనవాళ్లే

అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన వన్డే ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు తమ ఆధిపత్యాన్ని మరోసారి చాటుకున్నారు. ముఖ్యంగా వన్డే బ్యాటింగ్ జాబితాలో టాప్-5 స్థానాల్లో ముగ్గురు టీమిండియా ఆటగాళ్లే ఉండటం విశేషం. భారత యువ సంచలనం శుభ్‌మన్ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతుండగా, కెప్టెన్ రోహిత్ శర్మ రెండో స్థానానికి ఎగబాకాడు.

## తెలంగాణ అంతటికీ
# రెడ్ అలర్ట్ జారీ

- భారీ వర్షాల నేపథ్యంలో తెలంగాణ అంతటికీ రెడ్ అలర్ట్ జారీ చేసిన వాతావరణ కేంద్రం
- రాష్ట్రవ్యాప్తంగా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని వెల్లడి



హైదరాబాద్,ఆగస్టు13,(నిజం చెపుతాం) భారీ వర్షాల నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఇవాళ, రేపు తెలంగాణ అంతటికీ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఈ మేరకు వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న ప్రకటించారు. ఖమ్మం, భద్రాద్రి, మెదక్, వికారాబాద్, భూపాలపల్లి, ములుగు, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు వెల్లడించారు. అలాగే కామారెడ్డి, జనగామ, కుమురం భీం, ఆసిఫాబాద్, ఆదిలాబాద్, హైదరాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్ధిపేట, వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, మంచిర్యాల జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా రేపు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. ఇక, హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడొచ్చని నాగరత్న చెప్పారు.

## భూధార్ నంబర్లను
# కేటాయించాలి
### ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- మ్యుటేషన్లు త్వరగా పూర్తిచేయాలి
- నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం
- కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం బుధవారం సాయంత్రం సమీక్ష
- మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి
- ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలి
- సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి



హైదరాబాద్, ఆగస్టు 13 (నిజం చెపుతాం): రాష్ట్రవ్యాప్తంగా భూములకు త్వరలో భూధార్ నంబర్ల కేటాయించాలని, ఇందుకు అవసరమైన ప్రణా ళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖలపై సీఎం బుధవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సుల్లో వారసత్వ, ఇతర మ్యుటేషన్లకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలన్నారు. లైసెన్డ్ సర్వేయర్లు సర్వే చేసిన అనంతరం రెగ్యులర్ సర్వేయర్లు వాటిని స్క్రూటినీ చేసేలా చూడాలని సీఎం సూచించారు. కోర్ అర్బన్ ఏరియాలో నూతనంగా నిర్మించనున్న 10 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నమూనాలను సీఎం పరిశీలించారు.ప్రతి కార్యాలయంలో పార్కింగ్, క్యాంటీన్, ఇతర మౌలిక వసతులు ఉండాలని, కార్యాలయాలు పూర్తిగా ప్రజలకు స్నేహపూర్వక వాతావరణంలో, సౌకర్యవంతంగా ఉండేలా చూడాలని సీఎం ఆదేశించారు.

## నిస్సహాయ ప్రభుత్వంలో నిస్సహాయ పాలన
# సాగుతోంది
### ప్రభుత్వ అసమర్థత కారణంగా అంతర్జాతీయ స్థాయి ఎకో పార్క్ పనులు నిలిచిపోయాయి: కేటీఆర్

- కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై కేటీఆర్ ఫైర్
- రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టిందని మండిపాటు
- రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టి రాజకీయాలు, ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోంది
- రెండేళ్ల క్రితమే ఎకో పార్క్ మెజార్టీ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసింది



హైదరాబాద్,ఆగస్టు13,(నిజం చెపుతాం) హైదరాబాద్ కొత్వాల్ గూడ ఎకో పార్క్ ఆలస్యంపై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. రేవంత్ ప్రభుత్వం ప్రజా సేవను పక్కన పెట్టి రాజకీయాలు, ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యతను ఇస్తోందని విమర్శించారు. ప్రభుత్వ అసమర్థత వల్లే కొత్వాల్ గూడ ఎకో పార్క్ పనులు నిలిచిపోయాయని అన్నారు. రెండేళ్ల క్రితమే ఎకో పార్క్ మెజార్టీ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. హైదరాబాదీల కోసం నిర్మించిన అంతర్జాతీయ పార్క్ ఇది అని కేటీఆర్ అన్నారు. ఈరోజు వరకు పార్క్ పనులు పూర్తి కాని పరిస్థితి నెలకొందని అసహనం వ్యక్తం చేశారు. నగర ప్రతిష్ఠను పెంచే ఈ ప్రాజెక్ట్ ప్రభుత్వ అశక్తత, అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందని దుయ్యబట్టారు. నిస్సహాయ ప్రభుత్వ హయాంలో నిస్సహాయ పాలన కొనసాగుతోందని విమర్శించారు.

## ఐర్లాండ్‌లో
# భారతీయుడిపై దాడి

- ఇటీవల ఐర్లాండ్ లో భారతీయులపై దాడులు
- జాత్యహంకార ధోరణితోనే దాడులు
- ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఐర్లాండ్ దేశాధ్యక్షుడు



డబ్లిన్‌లోని ఫెయిర్‌వ్యూ పార్క్‌లో ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ఒక భారతీయుడిపై ముగ్గురు టీనేజర్లు దాడి చేశారు. ఈ ఘటనలో బాధితుడు తీవ్రంగా గాయపడ్డాడు. అతడికి ఆసుపత్రిలో ఎనిమిది కుట్లు వేయాల్సి వచ్చింది. బాధితుడు తన అనుభవాన్ని వివరిస్తూ, "నేను పార్క్ నుంచి ఇంటికి నడుస్తుండగా, ఒక టీనేజర్ ఎలక్ట్రిక్ స్కూటర్‌పై వచ్చి నా కడుపులో తన్నాడు.

## వీధి కుక్కలపై సుప్రీంకోర్టు తీర్పుపై తీవ్ర
# అభ్యంతరాలు
### తీర్పును పరిశీలిస్తామన్న చీఫ్ జస్టిస్

- ప్రజల భద్రత, జంతువుల హక్కుల మధ్య సమతుల్యత అవసరమన్న సుప్రీంకోర్టు
- సమస్యకు హేతుబద్ధమైన పరిష్కారం కనుగొనాలని ధర్మాసనం సూచన



న్యూఢిల్లీ,ఆగస్టు13,(నిజం చెపుతాం) ఢిల్లీలో తీవ్రమైన సమస్యగా మారిన వీధికుక్కల బెడదపై సుప్రీంకోర్టు కీలక తీర్పును వెలువరించిన సంగతి తెలిసిందే. వీటి వల్ల రేబిస్ మరణాలు పెరుగుతున్నాయని, 8 వారాల్లోపు వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని జస్టిస్ పార్థివాలి, జస్టిస్ ఆర్.మహదేవన్ లతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. ఈ తీర్పుపై పలువురు ప్రముఖులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. తీర్పుపై పునరాలోచించాలని కోరతూ చీఫ్ జస్టిస్ కు లేఖ రాశారు.

## కాళేశ్వరం ప్రాజెక్టు కింది
# జలాశయాలను నింపాలి
### ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి హరీశ్ రావు లేఖ

- రైతుల కోసం ఆరో ప్యాకేజ్ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్న మాజీ మంత్రి
- జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని వెల్లడి
- క్యూలో నిలిచిన రైతులు.. ఆగిన హరీశ్ రావు
- రైతుల కోసం ఆరో ప్యాకేజ్ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలని విజ్ఞప్తి



హైదరాబాద్,ఆగస్టు13,(నిజం చెపుతాం) తెలంగాణ రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలను నింపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మిడ్ మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్ సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలని విజ్ఞప్తి చేశారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు పేర్కొన్నారు.


## అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులపై
# కొరడా
### 20 మంది బంగ్లాదేశీయులను బీఎస్ఎఫ్‌కు అప్పగించిన తెలంగాణ పోలీసులు



హైదరాబాద్,ఆగస్టు13,(నిజం చెపుతాం) హైదరాబాద్ నగరంలో అక్రమంగా నివసిస్తున్న పలువురు బంగ్లాదేశీయులను తెలంగాణ పోలీసులు సరిహద్దు భద్రతా దళానికి (బీఎస్ఎఫ్) అప్పగించారు. ఈ విషయాన్ని తెలంగాణ పోలీసులు అధికారికంగా ధృవీకరించారు. సుమారు 20 మంది బంగ్లాదేశీయులను దేశ సరిహద్దు వద్ద బీఎస్ఎఫ్ అధికారులకు అప్పగించినట్లు రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరంతో పాటు దేశవ్యాప్తంగా అక్రమంగా నివసిస్తున్న బంగ్లాదేశీయులను పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకుంటున్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో
# అప్రమత్తంగా ఉండండి
### ముఖ్యమంత్రి చంద్రబాబు

- భారీ వర్షాలు, వరదలపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- కృష్ణా నదికి 5 లక్షల క్యూసెక్కుల వరద వచ్చే అవకాశం ఉందని అంచనా



రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. సీఎం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమీక్షకు మంత్రులు వంగలపూడి అనిత, నిమ్మల రామానాయుడు, సీఎస్ విజయానంద్ తదితరులు హాజరయ్యారు. విపత్తు నిర్వహణ, వ్యవసాయం, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు కూడా ఈ అత్యవసర సమీక్షలో పాల్గొన్నారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రాగల రెండు మూడు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో అప్రమత్తత చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేశారు.

## పని విధానాలకు అంగీకరిస్తే వేతనాల
# పెంపుకు సిద్ధం
### నిర్మాతల నుంచి షరతులు ఉన్నాయన్న దిల్ రాజు



హైదరాబాద్,ఆగస్టు13,(నిజం చెపుతాం) సినీ కార్మికుల వేతనాలు పెంచాలని ఫెడరేషన్ గత కొద్ది రోజులుగా డిమాండ్ చేస్తోందని, అయితే నిర్మాతల నుంచి కొన్ని షరతులు ఉన్నాయని ప్రముఖ నిర్మాత, ఎఫ్‌డీసీ ఛైర్మన్ దిల్ రాజు వెల్లడించారు. వేతనాల పెంపు అంశంపై నిర్మాతలు, ఫెడరేషన్ నాయకుల మధ్య చర్చలు కొనసాగుతున్నట్లు తెలిపారు. మరో రెండు, మూడుసార్లు చర్చలు జరగాల్సి ఉందని ఆయన పేర్కొన్నారు. పని విధానాలకు అంగీకరిస్తే వేతనాలు పెంచేందుకు నిర్మాతలు సుముఖంగా ఉన్నట్లు చెప్పారు.

## తిరుమలలో దర్శనం, వసతి పేరిట 30
# నకిలీ వెబ్ సైట్లు

- శ్రీవారి భక్తులను లక్ష్యంగా చేసుకుని పెరిగిపోతున్న సైబర్ మోసాలు
- దర్శనం, వసతి పేరుతో నకిలీ వెబ్‌సైట్లను గుర్తించిన పోలీసులు
- ఇప్పటికే 28 మోసపూరిత వెబ్‌సైట్లను తొలగించినట్లు వెల్లడి



తిరుమల శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తులను సైబర్ నేరగాళ్లు లక్ష్యంగా చేసుకుంటున్నారు. దర్శనం టికెట్లు, వసతి సౌకర్యాలు కల్పిస్తామంటూ ఆన్‌లైన్‌లో నకిలీ వెబ్‌సైట్లతో మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో తిరుమల పోలీసులు అప్రమత్తమయ్యారు. భక్తులు అప్రమత్తంగా ఉండాలని, కేటుగాళ్ల వలలో చిక్కుకోవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఈ మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు తిరుపతి జిల్లా ఎస్పీ వి. హర్షవర్ధన్‌రాజు ఆదేశాలతో రంగంలోకి దిగిన పోలీసులు, శ్రీవారి సేవల పేరుతో నడుస్తున్న 30కి పైగా నకిలీ వెబ్‌సైట్లను గుర్తించారు. వీటిని సెర్చ్ ఇంజిన్‌ల నుంచి శాశ్వతంగా తొలగించేందుకు చర్యలు చేపట్టారు.

# ప్రజల ఓటు పవిత్రం -డబ్బుకు అమ్మకూడదు”

**- కేతావత్ బాబు రామ్ నాయక్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ %-% గిరిజన సంక్షేమ సంఘం, మరియుజిల్లా అధ్యక్షుడు**



%డిండి ఆగస్టు 13(నిజంచెపుతాం)భారత రాజ్యాంగం ప్రజల హక్కులు, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ కోసం రూపుదిద్దుకున్న పవిత్ర పత్రం అని కేతావత్ బాబు రామ్ నాయక్ నేడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గత ఏడు దశాబ్దాల పాలకుల స్వార్థపూరిత నిర్ణయాలు, అవినీతి, అధికార దుర్వినియోగం వల్ల ఆ పవిత్రత దెబ్బతిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రోజు ప్రజాసేవ కంటే వ్యక్తిగత లాభాల కోసం రాజకీయాల్లోకి వచ్చే వారు ఎక్కువైపోయారని, ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం, ప్రలోభాలతో ఓట్లు కొనుగోలు చేసే అభ్యర్థులు గెలిచిన తర్వాత ప్రజలకు న్యాయం చేయలేరని ఆయన స్పష్టం చేశారు.మరియు ప్రజలకు పిలుపునిస్తూ %-% “మీ ఓటు పవిత్రం. దానిని మద్యం, డబ్బు, ప్రలోభాలకు అమ్మడం అనేది మీ భవిష్యత్తునే అమ్మేసినట్లే. కాబట్టి ఓటు హక్కును జాగ్రత్తగా సద్వినియోగం చేసుకోండి” అని హితవు పలికారు.స్థానిక ఎన్నికలలో(లోకల్ బాడీ) ఎన్నికలే మార్పుకు ఆరంభమని ఆయన పేర్కొన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలోనే ప్రజల సమస్యలు పరిష్కారం కావాలని, పార్టీ ఆదేశాలకు కాకుండా నిజమైన ప్రజా సేవ కోసం కృషి చేసే అభ్యర్థులకు అవకాశమివ్వాలని ప్రజలను కోరారు. గ్రామంలో మార్పు మొదలైతేనే రాష్ట్ర, దేశ స్థాయిలో మంచి పాలన వస్తుందని తెలిపారు అదేవిధంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో కొన్ని మీడియా సంస్థలు, పెద్ద వ్యాపార వేత్తలు రాజకీయాలను వ్యాపారంగా మార్చేశారని, ముప్పై సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కొందరు నాయకులు తమ ఆస్తులను బహిరంగపరచలేని స్థితికి చేరారని ఆయన విమర్శించారు.ప్రజలకు పిలుపు ఇచ్చారు త్వరలో జరగబోయే ఎలక్షన్ లో లోకల్ బాడీ నుండి పార్లమెంట్ వరకు నిజమైన ప్రజాసేవకులను మాత్రమే ఎన్నుకోండి,డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలకు లొంగకండి అదేవిధంగా గ్రామస్థాయిలోనే మార్పు ప్రారంభించి రాష్ట్రం, దేశ అభివృద్ధికి దోహదపడండి మరియు ఓటు హక్కును పవిత్రమైన బాధ్యతగా భావించి సద్వినియోగం చేసుకోండి అని ప్రజలకు కోరినారు అదేవిధంగా “ప్రజల భవిష్యత్తు, వారి ఓటు బలంపై ఆధారపడి ఉంటుంది. ప్రతి ఓటు దేశానికి దిశానిర్దేశం చేసే శక్తి కలిగివుంటుంది. దానిని అమ్మేయడం అంటే మీ హక్కును, మీ భవిష్యత్తును వదిలిపెట్టే తప్పిదం” ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

# సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయం ప్రారంభం

సంస్థాన్ నారాయణపురం,అగస్టు13,(నిజం చెపుతాం): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుమతితో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీను నాయక్,ఆధ్వర్యంలో నూతనంగా కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయాన్ని ప్రారంభించారు.తదనంతరం మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను వివిధ గ్రామాల బాధితులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన 31 గ్రామపంచాయతీల గ్రామ శాఖ అధ్యక్షులు,కార్యకర్తలు అభిమానులు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.






# వర్షం పడితే చాలు డిండి బస్టాండ్ ఆవరణ అంతా బురదమాయం

**- బస్టాండ్ ఆవరణ చిత్తడిగా మారినా పట్టించుకోని ఆర్ టి సి అధికారులు.**
**- రోజు రోజుకు పెరుగుతున్న చిత్తడి (బురద)**
**- ఆదాయం మీదవున్న శ్రద్ధ ప్రయాణికుల సంక్షేమం మీద లేదా?**

డిండి ఆగష్టు 13 (నిజంచెపుతాం):డిండి మండల కేంద్రంలో ని బస్టాండ్ ఆవరణలో వర్షం పడితే చాలు మొత్తం చిత్తడిగా మారిపోతుందని ప్రయాణికులు వాపోతున్నారు. బస్సులు బయటికి వెళ్లే మార్గం లో బురదమయంగా టైర్లకు బురద అంటుకొని జాతీయ రహదారి అంతా బురదతో నిండిపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రయాణికులు తెలిపారు. తెలంగాణా రోడ్డు రవాణా సంస్థ (టి యస్ ఆర్ టి సి) అచంపేట్ అధికారులకు ఆదాయం మీదవున్న శ్రద్ధ ప్రయాణికుల సంక్షేమం మీద లేదా అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.తాత్కాలిక మరమత్తులు చేయకుండా శాశ్వత పరిష్కారం చేసేవిధంగావెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, మండల ప్రజలు టి. యస్ ఆర్ టి సి అధికారుల ను కోరుతున్నారు.





# ఆలేరు మండల పద్మశాలి కమిటీ సమావేశం



ఆలేరు ఆగస్టు 13 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని బి.ఎం.పీ.ఎస్ ట్రాన్స్‌పోర్ట్ వద్ద ఆలేరు మండల పద్మశాలి కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది.పద్మశాలి చేనేత కళాకారుల అభివృద్ధి రాబోయే ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవం ఏర్పాట్లపై చర్చించడం జరిగింది.ఈ సమావేశంలో మండల పద్మశాలి అధ్యక్షులు సామల సత్యనారాయణ,ప్రధాన కార్యదర్శి అంకం రాజు ఆధ్వర్యంలో,గౌరవ అధ్యక్షులు రచ్చ రాంనర్సయ్య సమక్షంలో జరిగింది.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ చేనేత భరోసా,త్రిఫ్ట్ పథకం,చేనేత భీమా,రుణ మాఫీ వంటి ప్రభుత్వ పథకాలు ప్రతి చేనేత కళాకారునికి ల చేరేలా కృషి చేయాలని,మూడు నెలలకు ఒకసారి మండల కమిటీ సమావేశాలు నిర్వహిస్తూ చేనేత వృత్తిని కొనసాగిస్తున్న కళాకారుల అభివృద్ధికి వెన్నుదన్నుగా ఉండాలని,చేనేత కళను కాపాడుకునే క్రమంలో అందరూ ఏకతాటిపై ముందుకు సాగాలని,అలాగే రాజకీయంగా కూడా పద్మశాలి సమాజం ఎదగాలని పిలుపునిచ్చారు.రాబోయే ఆగస్టు 15న ఉదయం 9 గంటలకు బి.ఎం.పీ.ఎస్ (బజాజ్ షోరూమ్ ప్రక్కన) జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరగనున్నదని,అందరూ సమయానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామ అధ్యక్షులు ఎలగందుల లక్ష్మీనారాయణ,నోముల వాసుదేవ్,కొలనుపాక గ్రామ అధ్యక్షులు,మాజీ సర్పంచ్ ఎలగందుల వెంకటేశ్వర్లు,మాజీ వార్డు సభ్యులు ఎలగందుల రామబుషి,చింతకింది నరసింహులు,గుండు బిక్షపతి,అందేరాములు,రచ్చ ఆంజనేయులు,అంకం మల్లేశం,ఎలగందుల సిద్ధులు,ఎలగందుల చక్రపాణి,దాసి లక్ష్మీనారాయణ,సీత బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# డిండి మండల కేంద్రంలో వాహనాల తనిఖీ

**- వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చిన స్టేషన్ హౌస్ ఆఫీసర్ - సిహెచ్ బాలకృష్ణ**

డిండి ఆగస్టు 13 (నిజంచెపుతాం): డిండి మండల కేంద్రంలో నేడు ఉదయం 10 గంటల సమయంలో స్థానిక పోలీస్ సిబ్బంది ద్విచక్ర వాహనాల తనిఖీ లో భాగంగా నెంబర్ ప్లేట్లు లేని 12 వాహనాలను తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించడము జరిగినదని మరియు వాహనదారులకు కౌన్సిలింగ్ ఇచ్చి వాటికి సంబంధించి ఈ చలాన్ విధించారని స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాలకృష్ణ ప్రకటనలో తెలిపారు ఈ తనిఖీలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు



# నూతన ఎస్సై డి.అశోక్‌కు ఘన సన్మానం

**- కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్ కంది చంద్రకళ వెంకట్ రెడ్డి**




మోటకొండూరు ఆగస్టు13(నిజం చెపుతాం) మోటకొండూరు మండల పరిధిలోని నాంచారి పేట గ్రామ వాస్తవ్యులు కంది శశిధర్ రెడ్డి ఫౌండేషన్ చైర్ పర్సన్,తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి కంది చంద్రకళ వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు మండల పోలీస్ స్టేషన్ లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన డి.అశోక్ ను కలిసి శాలువాతో సన్మానించి శశిధర్ రెడ్డి ఫౌండేషన్ మెమొంటో అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంది వెంకట్ రాంరెడ్డి,చాడ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు పురపాలక సంఘంలో నిషా ముక్త్ భారత్ ప్రతిజ్ఞ



ఆలేరు ఆగస్టు 13 (నిజం చెపుతాం) నిషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం కింద ఆలేరు పురపాలక సంఘం కార్యాలయ ఆవరణలో కార్యాలయ సిబ్బంది,బిల్ కలెక్టర్లు,వార్డ్ ఆఫీసర్లతో కలిసి మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్ మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి,మత్తు పదార్థాలు ప్రస్తుతం చాక్లెట్ రూపంలో వస్తున్నాయని,వి.ఆర్ కాలేజీ మరియు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆలేరు విద్యార్థులు వాటికి బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని అన్నారు.డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ తోటి వారికి ఆదర్శంగా ఉండాలని,డ్రగ్స్ అమ్మకం,కొనుగోలు మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారం తెలిసిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ బి.జగన్ మోహన్,డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ జే.రాజారాం,ఎక్సైజ్ సీఐ దీపిక,ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు,వి.ఆర్ కాలేజీ ప్రిన్సిపాల్ నాలం అయ్యప్ప,వైస్ ప్రిన్సిపల్ యు.రాజు,పరిపాలన విభాగం కే.కీర్తి,పర్యావరణ ఇంజనీర్ డి.నర్సింహులు,కార్యాలయ సిబ్బంది,వార్డ్ ఆఫీసర్లు ఎ.అనిత,సుకన్య,బిల్ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

# పెట్టుబడి దారి వర్గానికి కొమ్ముకాస్తున్న మోడీ ప్రభుత్వం

మునుగోడు ఆగస్టు 13(నిజం న్యూస్): కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ మునుగోడు సెంటర్లో రైతులు కార్మికులు సిపిఐ ఆఫీసు నుండి భారీగా ర్యాలీగా బయలుదేరి మునుగోడు సెంటర్లో నిరసన కార్యక్రమం తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఆగస్టు 13న దేశవ్యాప్త నిరసన కార్యక్రమం జరుగుతా ఉంది దీని అంతటికీ కారణం నరేంద్ర మోడీ తీసుకొచ్చి కార్మిక రైతు వ్యతిరేక చట్టాలకు నిరసన చేయాల్సిన పరిస్థితి ఏర్పడ్డది ఈ మధ్యకాలంలో అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ సుంకాల పేరుతో రైతులు పండించిన పంటలను ఇతర దేశాలకు ఎగుమతి దిగుమతి చేద్దామంటే సుంకాల పేరుతో ఇబ్బందులకు గురిచేస్తూ రైతులు పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర అమ్మ పోతే అడవి కొనబోతే కొరివి అన్న విధంగా కేంద్రంలో మోడీ ప్రభుత్వం




వివరిస్తుంది తర్వాత కార్మికుల పైన రైతుల పైన దాడి మొదలు పెట్టాడని వారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల కార్యదర్శి బెల్లం శివయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు పందుల చిన్న నరసింహ, రైతు సంఘం మండల కమిటీ సభ్యులు అందుగుల నరేష్, సిరగోని మారయ్య, సైదులు, గోలి హుస్సేన్, మాలాద్రి, మందుల ఎంకన్న, ఈద సైదులు తదితరులు పాల్గొన్నారు...

# మోటకొండూరు మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




మోటకొండూరు: ఆగస్టు 13(నిజం చెపుతాం) మోటకొండూరు పోలీస్ స్టేషన్ తరుపున మండల ప్రజలందరికీ ముఖ్యమైన సమాచారం ఏమనగా 13 ఆగస్టు 2025 ఉదయం నుండి రాబోవు మూడు రోజులలో భారీ మరియు అతిభారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నందున మండలంలోని గ్రామాలలో ఉండే ప్రజలందరూ ఈ క్రింది సూచనలు పాటించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ...ముఖ్యంగా మండలంలో కొన్ని వాగులు కలవర్ట్స్ చెక్ డ్యాములు మరియు ఇతర కాలువలు పొంగిపొర్లే అవకాశం ఉన్నది.వాటిని గమనిస్తూ నీటి ప్రవాహం ఎక్కువ ఉన్నట్లయితే అట్టి మార్గము గుండా ప్రయాణం నిలుపుదల చేసుకోవాలి గ్రామంలో పాత ఇళ్ళు కూలిపోయే ప్రమాదం ఉంటది ఆ ఇళ్లలో నివాసం ఉంటున్నటువంటి వారిని తక్షణమే ఖాళీ చేసి తగు ఏర్పాట్లు చేసుకోవాలి.మీ మీ గ్రామాలలో వాగులు మరియు కాలువలు నీటి ప్రవాహాలు పొంగి పొర్లుతున్నట్టు మీకు సమాచారం తెలిసినట్లయితే వెంటనే గ్రామంలోని వాట్సాప్ గ్రూపులో సమాచారం తెలిపి లోకల్ పోలీస్ స్టేషన్ కూడా సమాచారం ఇవ్వగలరు.అలాగే రోడ్ల ప్రక్కన చెట్టు కూలిపోయినట్లయితే వాటిని గమనించి సమాచారం అన్ని గ్రూపులో పెట్టాలి వెంటనే అందరం కలిసి రాబోవు ఆక్సిడెంట్స్ ని నివారించాలి,మండలంలోని గ్రామాలలో జెసిబి లు ఉన్నట్లయితే వాటి యొక్క డ్రైవర్లు మరియు ఓనర్స్ ని అప్రమత్తంగా ఉంచి వారి ఫోన్ నంబర్స్ అందరం తీసుకొని అందుబాటులో ఉంటే ఏదైనా ప్రమాదం సంభవించితే వెంటనే మనమందరం స్పందించి అట్టి ప్రమాద తీవ్రతను తగ్గించడానికి అందరం సహాయ సహకారాలు చేసుకోవాలి.ముఖ్యంగా గ్రామంలోని యువకులు రాజకీయ నాయకులు కుల సంఘాలు మరియు అందరు పోలీస్ వారికి సహకరిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రమాదాన్ని గమనించి అందరి సహాయ సహకారాలతో ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలని, మండలంలోని గ్రామాలలో వ్యవసాయ మరియు గొర్ల కాపార్లు చాలా అప్రమత్తంగా ఉంటూ నీటి ప్రవాహాలను గమనించగలరు.ఎవ్వరి దృష్టికైనా ప్రమాదాలకు సంబందించి తెలిస్తే గ్రామంలోని అన్ని వాట్సాప్ గ్రోపులో పంపగలరు.ఇట్టి సమాచారాన్ని గ్రామాలలోని అన్ని వాట్సాప్ గ్రూపులో పంపి రాబోవు ప్రమాదలను నివారించడంలో అందరు భాగస్వాములు కావాలి అని విజ్ఞప్తి చేశారు.

# పల్లెర్ల లో ఘనంగా బోనాల పండగ

**- ముత్యాలమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి**

ఆత్మకూర్(ఎం) ఆగస్టు 13(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామంలో ఘనంగా బోనాల పండగ మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు ముత్యాలమ్మ వారికీ దుప దీప నైవేద్యాలతో మహిళాలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు మాజీ సర్పంచ్ నాయిని నర్సింహా రెడ్డి మాట్లాడుతూ స్త్రీలకు మాత్రమే పరిమితమైన పండుగలు బోనాలు,బతుకమ్మ,తెలంగాణ సంస్కృతిలో కనిపించే గొప్ప పండుగలు ఇందులో బోనాలకు ఒక విశిష్టత మహిళలు ఆత్మవిశ్వాసంతో సగర్వంగా తలెత్తుకొని జరుపుకునే అవకాశం ఇస్తుంది బోనం ఎందుకంటే తల దించితే బోనం ఎత్తలేరు అమ్మవారు తనకు సమర్పించే బోనం ద్వారా మహిళలకు ఎంత గొప్ప అవకాశం కల్పించింది. ముత్యాలమ్మ వారి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ పాడి పంటలు మంచిగా ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణారెడ్డి,నర్సింహా రెడ్డి మాధవరెడ్డి, మధుసూదన్ రెడ్డి, మల్లయ్య, ఆనంద్,నరేందర్ రెడ్డి,యాదిరెడ్డి, నర్సిరెడ్డి,వెంకటయ్య,శేఖర్ రెడ్డి, నర్సింహా క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు







## అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

**- ట్రంప్ కు మోడీ దాసోహం కావొద్దు.**

తుర్కపల్లి, ఆగష్టు 13(నిజం చెపుతాం) అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని, ట్రంప్ కు దేశ ప్రధాని మోడీ దాసోహం కావొద్దని, ట్రంప్ బెదిరింపులకు లొంగొద్దని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు.బుధవారం రోజున తుర్కపల్లి సిపిఎం పార్టీ ఆఫీసు లో సిపిఎం ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి 73 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిపిఎం తుర్కపల్లి మండల కమిటీ సమావేశం దార్ల దుర్గయ్య అధ్యక్షతన జరిన సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ పాల్గొని మాట్లాడుతూ సీతారాం ఏచూరి విద్యార్థి దశ నుండే వామపక్ష రాజకీయాలకు ఆకర్షితులై ఎస్ఎఫ్ఐ లో చేరి ఢిల్లీలోని జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీలో యూనివర్సిటీ అధ్యక్షుడిగా, ఎస్ఎఫ్ఐ అఖిలభారత అధ్యక్షులుగా, సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్ బ్యూరో సభ్యులుగా, అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా అంచలంచెలుగా బాధ్యతలు నిర్వహించిన మార్క్సిస్టు మేధావి అని కొనియాడారు. సామ్రాజ్యవాదం విషయంలో, మతోన్మాదం విషయంలో మార్క్సిస్టు సిద్ధాంతాన్ని మన దేశానికి అనువయింప చేస్తూ దిశ, దశను నిర్దేశించారని అన్నారు. వారి ఆశయ సాధన కోసం పార్టీ శ్రేణులు పునరంకితమై పని చేయాలని పిలుపునిచ్చారు.కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమెరికన్ అధ్యక్షులు ట్రంప్ కు మోకరిల్లిపోతున్నదని, అమెరికాకు జూనియర్



భాగస్వామిగా భారతదేశాన్ని మార్చాడని అన్నారు. అమెరికా ఆర్థిక సంక్షోభం నుండి బయటపడడానికి మన దేశం మీద రోజుకో పద్ధతిన టారిఫ్ లు విధిస్తూ తన పెత్తనాన్ని చెలాయిస్తున్నదని అన్నారు. రష్యా-ఉక్రెయిన్, పాలస్తీనా-ఇజ్రాయిల్, ఇరాన్-ఇజ్రాయిల్, ఇండియా-పాకిస్తాన్ దేశాల మధ్యన యుద్ధాలు చేపిస్తూ, ఆయుధాల వ్యాపారాన్ని చేస్తూ ప్రపంచ శాంతికి విఘాతాన్ని కలిగిస్తున్నదని అన్నారు.భారత ప్రభుత్వం ఇటీవల అమెరికాతో చేసుకున్న వ్యవసాయ, పాడి ఉత్పత్తుల దిగుమతుల వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మండల కమిటీ సభ్యులు కొక్కొండ లింగయ్య తలారి మాతయ్య గడ్డమీది నరసింహ తూటి వెంకటేశం గుండెబోయిన వెంకటేశం దార్ల దుర్గయ్య కోట నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంతరిక్ష విజ్ఞానంతోనే ప్రపంచ అభివృద్ధి సాధ్యం

**- ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి**

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 13(నిజం చెపుతాం) నారాయణఖేడ్ టౌన్ : ప్రపంచ విజ్ఞాన అభివృద్ధిలో భారతీయ శాస్త్రవేత్తల కృషి ప్రశంసనీయమని దానిని ఆదర్శంగా తీసుకొని ప్రతి విద్యార్థి సైన్స్ అండ్ టెక్నాలజీ లో తమవంతు పాత్రను పోషించాలని తిరువనంతపురం ఇస్రో శాస్త్రవేత్త హర్షవర్ధన్ రెడ్డి అన్నారు . బుధవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్లో ఏర్పాటుచేసిన అంతరిక్ష పరిశోధన విద్యార్థుల కర్తవ్యం అనే అంశంపై మన ప్రాంతానికి చెందిన మార్డి నివాసి ఎన్నం హర్షవర్ధన్ రెడ్డి కేరళలోని తిరువనంతపురం ఇస్రో కేంద్రంలో పని చేస్తున్నారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకొని నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టాలన్నారు . మానవ జీవితంలో సైన్స్ అనేది ప్రత్యేక స్థానాన్ని సంపాదించిందని దానిని ఎంతగా అభివృద్ధి పరుస్తే అంత సమాజం ఉన్నతంగా జీవిస్తుంది అన్నారు. ఇస్రో శాస్త్రవేత్తలు అనేక రకాలైనటువంటి ఆవిష్కరణలో



చేశారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అడిగిన అనేక ప్రశ్నలకు తగిన స్థలాలు సూచనలిస్తూ వారిని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ హెచ్ఎం అశోక్ గౌడ్ . ఉపాధ్యాయులు రాజశేఖర్, వెంకట్రావు,రాజయ్య, చంద్రశేఖర్, లక్ష్మణరావు, ధన్సింగ్ తదితరులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 13(నిజం చెపుతాం) నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని చందాఖాన్ పల్లి లో బుధవారం రోజు తెలంగాణ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నెరవేర్చాలనే ఉద్దేశంతో గూడు లేని వారి గోస తీర్చడానికి ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వాలని ఉద్దేశంలో భాగంగా బుధవారం రోజు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోనీ ప్రతి ప్రతి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గారు అన్నారు.మొదటి విడతలో ఇల్లు మంజూరైన వారు తక్షణమే తమ ఇండ్ల నిర్మాణాలు చేపట్టిన పూర్తి చేసుకోవాలన్నారు నిర్మాణ దశలను బట్టి సకాలంలో బిల్లులు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు, ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందజేస్తుందన్నారు ఇందిరమ్మ మంజూరు అయి ఇంటి నిర్మాణానికి డబ్బులు లేని పేదలకు మహిళా సంఘాల నుంచి లక్ష రూపాయల రుణం ఇస్తున్నట్టు ఈ అవకాశాన్ని నిరుపేదలు



వినియోగించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, హౌసింగ్ ఎఇ వంశీ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్,తహెర్ అలీ మండలం కాంగ్రెస్ అధ్యక్షులు,పండరి రెడ్డి మాజీ ఎంపీటీసి, శంకర్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్,అంజి రెడ్డి,తుకారాం, నగేష్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికిఆర్థిక సహాయం

**- దైద రవీందర్**
**- 10000 రూపాయలు ఆర్థిక సహాయం**

నకిరేకల్ ఆగస్టు 13 ( నిజం చెపుతాం ) బుధవారం నకిరేకల్ నియోజకవర్గ కేంద్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మహిళా కార్యకర్త అయిన దీకొండ గోపాల్ రావు ధనమ్మల కుమార్తె తేదీ 14బి08బి2025 జరుగున వివాహ ఖర్చులకోసం ( పదివేల రూపాయలు)10000 ఆర్థిక సాయం అందజేసిన దైద రవీందర్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి



## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం





**- ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**
**- రేణిగుంట పీఏసీఎస్ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే,డీసీసీబీ చైర్మన్**

రాజపేట,మేజర్ న్యూస్: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.బుధవారం మండలంలోని రేణికుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన కార్యాలయం,రైతు సేవ భవనాన్ని ఉమ్మడి నల్లగొండ డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు.అనంతరం పీఏసీఎస్ చైర్మన్ చింతలపూరి భాస్కర్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతులకు సేవలందించడంలో వ్యవసాయ సహకార సంఘాలు పనిచేస్తున్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వము ఏర్పడిన18 నెలల్లోనే రైతు సంక్షేమానికి లక్ష కోట్లు కేటాయించారని రైతులకు సేవలందించడంలో ఎప్పుడు వెనుకడుగు వేయలేదన్నారు.రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతతో పనిచేస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.పీఏసీఎస్ ల ద్వారా చిన్న,సన్న కారు రైతులకు అనేక ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో ఎక్కడ ఎరువుల కొరత లేదని అన్ని పీఏసీఎస్ కేంద్రాల్లో అందుబాటులో ఉందన్నారు. రైతులకు క్రాప్ లోన్లు ఇచ్చేందుకు రేణిగుంట సహకార సంఘానికి రూ.50 లక్షలు,నూతన భవనం ఫర్నిచర్ కోసం రూ.1లక్ష 50 వేలు,మరియు ఏటీఎం ను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు విట్టల్ నాయక్, బాలరాజు,పీఏసీఎస్ డైరెక్టర్లు, తాసిల్దార్ అనిత,సీఈవో సిలువేరు శేఖర్ మరియు కిసాన్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్,బీసీ జూకంటి ప్రవీణ్ కుమార్, ఇంజ నరేష్, బొంత సుధాకర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సుగుణమ్మ

**- సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఒక వరం :**
**ఎమ్మెల్యే బండారి కార్పోరేటర్ బన్నాల**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఆగస్టు 14 (నిజం చెపుతాం) అనారోగ్యంతో హాస్పిటల్లో అడ్మిట్ అయిన చిల్కానగర్ డివిజన్లోని రాఘవేంద్ర నగర్ కాలనీ లో అపార్ట్మెంట్లో వాచ్మెన్ గా నివాసం ఉంటున్న సుగుణమ్మకు చికిత్స నిమిత్తం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో హాస్పిటల్ కి ఆయన ఖర్చులను సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చిన చెక్కుని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సుగుణమ్మ ఇంటికి వెళ్లి వారి యోగ క్షేమాలు తెలుసుకొని వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేయడం జరిగింది. అనంతరం సుగుణమ్మకి ఎటువంటి సహాయ సహకారాలు అవసరం ఉన్న తనను



సంప్రదించాలని వారికి ధైర్యం చెబుతూ ఆ భయం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ ముద్దం శ్రీనివాస్ యాదవ్, శ్యామ్, బాలు మొదలగు వారు పాల్గొన్నారు.

## తుర్కపల్లి మండల ప్రత్యేక అధికారిగా డాక్టర్ పి జానయ్య నియామకం.

తుర్కపల్లి, ఆగస్టు 13(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల ప్రత్యేక అధికారిగా జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ పి జానయ్య ను నియమించినట్లు ఎంపీడీవో లెంకల గీతారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ సంతోష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. నియామకం.



## ప్రతి ఇంటిపై జాతీయ పతాకం ఎగురవేద్దాం

**- ఎంపీ ఈటల రాజేందర్**
**- ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ఆగస్టు 14 (నిజం చెపుతాం)మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ రూరల్ మండల్లో బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కొరేముల నుంచి నారపల్లి తిరంగా ర్యాలీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షుడు విక్రం రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎంపి ఈటల రాజేందర్ మాట్లాడుతూ 79వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆపరేషన్ సింధూర్ విజయానికి చిహ్నంగా మన దేశ సైనికుల పరాక్రమంపై గర్వంతో ప్రతి ఒక్కరూ మన ఇండ్లపై జాతీయ పతాకాన్ని ఎగరేద్దాం మన దేశభక్తిని చాటి చెప్పే విధంగా ముందుకు వెళ్దామని అన్నారు ఈ కార్యక్రమంలో మండల్ మరియు మున్సిపల్ అధ్యక్షులు బస్వా రాజు గౌడ్, ఏర్పుల మహేష్ ,రాంపల్లి గిరి గౌడ్, సురేష్ నాయక్, కొమ్మిడి మహిపాల్ రెడ్డి జాతీయ





నాయకులు బిక్కు నాథ్ నాయక్ రాష్ట్ర ఓబీసీ నాయకులు కాలేరు రామోజీ అసెంబ్లీ కన్వీనర్ అమరం మోహన్ రెడ్డి, కన్వీనర్ గాలి సంపత్ మహిళామోర్చ నాయకురాళ్లు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు స్థానిక నాయకులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## పేటలో స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం వర్ధంతి వేడుకలు.

నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 13 (నిజం చెపుతాం) నారాయణపేట పట్టణంలోని సత్యనారాయణ చౌరస్తాలో జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 30 వ వర్ధంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకర్ల భీమయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజు, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం సేవలను ఆయన కొనియాడారు. పేద ప్రజల ఆశాజ్యోతి గా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని వారు అన్నారు. మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం నారాయణపేటకు ఎంతో అత్యంత ప్రియమైన నేతగా ఇక్కడి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని గుర్తు చేశారు. నారాయణపేట ముదిరాజ్ సంఘం నాయకులను రాజకీయాలలో ఎలా మెలగాలో ప్రజలు ప్రజల సమస్యలను ఎలా పరిష్కరించాలో వారికి అర్థమయ్యే విధంగా కృషిచేసిన మహా గొప్ప నేత అని అన్నారు. ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పేట నియోజకవర్గంలోని కొంతమందికి ఉద్యోగాలు ఇప్పించిన ఘనత కూడా ఆయనకే దక్కుతుందని, ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన లేని లోటును ఎవరు తీర్చలేరని అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు సరాఫ్ నాగరాజ్, పట్టణ అధ్యక్షుడు మిర్చి వెంకటయ్య, ఆర్టిఏ బోర్డు మెంబర్ పోషల్ రాజేష్, టిడిపి సీనియర్ నాయకుడు ఓం ప్రకాష్, నాయకులు అప్పిరెడ్డిపల్లి రాము, పల్ల వెంకట్ రాములు, పోలేముని కృష్ణ, మారుతి, వకీల్ ప్రశాంత్, కుంటిమారి అశోక్, సంతోష్, పి. సతీష్, రాజు, నారాయణ, గోపి, పళ్ళ రఘు, బొంబాయి బాలాజీ యాబన్న చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# వరద గ్రామాలలో ఎమ్మార్వో పర్యటన



హుజూర్నగర్ మండలం ఆగస్టు 13 నిజం చెపుతాం (రూరల్) హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామంలో రాత్రి కురిసిన వర్షానికి మీట్టగూడెం వేపల సింగారం గ్రామల మధ్యలో కల్వర్టుపై వరద ప్రవాహం ఎక్కువగా ఉండటం వల్ల రాకపోకలు బంద్ అయినాయి కొద్దిపాటి వర్షానికి కూడా కల్వర్టు దాటకుండా చేస్తుంది ఈ బ్రిడ్జి కట్టమని ప్రజలు అడుగుతున్న పట్టించుకునే నాధుడు ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నా కానీ బ్రిడ్జి నిర్మాణం జరగట్లేదు స్కూల్ విద్యార్థులు మరియు జనానికి చాలా ఇబ్బందికరంగా మారింది మంత్రిగారి ఇలాకానా లో హుజూర్నగర్ మండలం వేపల సింగారం గ్రామం ఇందిరమ్మ ఇండ్లు పైలట్ గ్రాముల ఎంపిక చేసిన గ్రామంలోని ఎన్నో ఎన్నో గొప్పలు చెప్పుకుంటున్న నాయకులు గ్రామములో ఉన్న సమస్యలు ఎవరు పట్టించుకునే వారు లేరు ఎంతో గొప్పగా చెప్పుకునే మేజర్ గ్రామపంచాయతీ లో కనీసం బలుపులు కూడా చేసే పరిస్థితి లేదు. కానీ చెప్పుకోవటానికి మాత్రం గ్రామం అన్ని విధానాల అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప అభివృద్ధి శూన్యం డ్రైనేజీ వ్యవస్థ గాని రోడ్లు గాని హరిజనవాడ మాజీ ఉప సర్పంచ్ ఇంటి ముందు డ్రైనేజీ పగలగొట్టి సంవత్సరంలో దాటింది కానీ పట్టించుకోని నాధుడు లేరు 2023 డిసెంబర్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే సమస్యలను తీరుస్తానని చెప్పేసి గ్రామ పంచాయతీలో కూర్చున్న పెద్ద నాయకులు సమస్య గురించి చెబితే మొఖం సాటేసి వెళ్లి పోతున్నారు మా గ్రామంలో పట్టించుకునే నాధుడు లేడు అని ప్రజలు వాపోతున్నారు కావున ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యల పరిష్కారం దిశగా పనిచేయాలని కోరుకుంటున్నాను ప్రజలు ఈ కార్యక్రమం ఎమ్మార్వో మరియు %=×% శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# ఘనంగానేషనల్ జిమ్17వ వార్షికోత్సవాలు

హుజూర్ నగర్ ఆగస్టు 13 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణం లోని నేషనల జిమ్ ని 2008 నాడు ప్రారంభించిన నేషనల్ జిమ్ 16 సంవత్సరాలు పూర్తి చేసుకుని 17వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా మాకు చాలా ఆనందంగా ఉంది 17 సంవత్సరాల నుండి మాకు సహకరిస్తున్న వాళ్లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ సందర్భంగా జిమ్ నిర్వాహకుడు రవి మాస్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం అందరి దృష్టి ఫిట్నెస్ పై ఉంటుంది ఫిట్గా ఉ ఒదామనుకుంటున్న పబ్లిక్ ఇందుకోసం జిమ్ లనే ఎంచుకుంటున్నారు అప్పుడు ఇంట్లోనో లేక పార్కులలో రోజు చేసేవాళ్ళు అప్పట్లో శారీరక శ్రమ కూడా ఎక్కువగా ఉండేది కాలం మారుతున్న కొద్ది కూర్చున్న చోటకి అన్ని వస్తున్నాయి దీంతో జనాల్లో ఒబిసిటీ ఒత్తిడి వంటివి పెరిగిపోతూనే ఉన్నాయి దీని వల్ల హెల్త్ ఇష్యూస్ వస్తున్నాయి దీంతో ఫిట్నెస్ పై దృష్టి



పెట్టారు జనం చాలామందికి ఆరోగ్యం పై అవగాహన వస్తుంది ఫిట్నెస్ ప్రజలందరూ కూడా ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

# ఆలోచనల పట్ల విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి





ఆగస్టు13 సూర్యాపేట నిజం చెపుతాం ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకోవాలితల్లిదండ్రుల కలలను, గురువుల నమ్మకాన్ని సాకారం చేయాలిభవిష్యత్తులో మంచి స్థాయికి చేరాలి మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగం కావాలి.సూర్యాపేట జిల్లా ఎస్పి కె. నరసింహఆలోచనల పట్ల విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని ఎస్పి నరసింహ అన్నారు.బుధవారంనషా ముక్త్ భారత్ అభియాన్, మాదకద్రవ్యాల రహిత భారతదేశ నిర్మాణం కార్యక్రమంలో భాగంగా జయ పాఠశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. డ్రగ్స్ నిర్మూలనలో భాగస్వామ్యం అవుతామని, దృఢమైన సమాజ నిర్మాణం లో భాగస్వామ్యం అవుతామని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు.మన ఆలోచనలను,అలవాట్లను నియంత్రనలో ఉంచుకోవాలని, విద్యార్థులు స్వీయ నియంత్రణ కలిగి ఉండాలని అన్నారు. మాదకద్రవ్యాల రహిత సమాజంగా తీర్చిదిద్దడంలో విద్యార్థులు, పౌరులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని తెలిపారు. పోలీసు ప్రజా భరోసా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నామని అన్నారు. యువత జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగడానికి కష్టపడి చదవాలని తల్లిదండ్రులు గురువుల మాటలు వింటూ వారి బాటలో పయనిస్తూ తమ ఆశయ సాధన కోసం యువత కృషి చేయాలని అన్నారు.ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్ చెప్పినట్లుగా దేశ భవిష్యత్తు యువత మీద ఆధారపడి ఉ ఒదన్నారు.ఆలాంటి యువత డ్రగ్స్ మత్తులో భవిష్యత్తు కోల్పోతున్నారు అన్నారు, డ్రగ్స్ మత్తులో యువశక్తి నిర్వీర్యం అవుతంది అన్నారు.దేశ ప్రగతికి యువత పునాదని అన్నారు. యువత కష్టపడి చదవాలని తల్లిదండ్రుల ఆశయ సాధన కోసం కృషి చేయాలని, చెడు మార్గంలో పయనించవద్దని కోరారు.డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కు బానిసలు కావద్దని ఎవరైనా చెడు మార్గంలో వెళ్తున్నప్పుడు తల్లిదండ్రులు దండిస్తారని, వారి మాటల విని చెడు స్నేహాలను వదులుకోవాలని అన్నారు. యువత కష్టాలను ఎదుర్కొని విజయాలు సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ప్రముఖ శాస్త్రవేత్త అబ్దుల్ కలాం జీవితం సాధించిన విజయాల గురించి వివరించి విద్యార్థులను మోటివేట్ చేశారు. జీవితంలో ఒక ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని వాటి సాధన కోసం నిరంతరం కూడా కృషి చేయాలని ఆయన అన్నారు.మనం ఏదైనా సాధించాలంటే ముందుగా ప్రణాళిక సిద్ధం చేసుకుని క్రమశిక్షణతో కష్టపడాలని నీకు నీవే యుద్ధానికి తయారు కావాలని,మీ అందరిని మంచి పౌరులుగా చూడాలన్నది మా ఆశ ఆకాంక్ష అని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పి ఉన్నతమైన పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత గురువులది అయితే, సమాజంలో నేర ప్రవృత్తి కలిగిన వారిని సత్ప్రవర్తన కలిగిన పౌరులుగా మార్చడం పోలీసుల విధి అన్నారుమాదకద్రవ్యాల ప్రభావము సోషల్ మీడియా ప్రభావము రోడ్డు ప్రమాదాలు ఇలా సామాజిక అంశాలపై పోలీసు కళాబృందం పాటలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సైలు ఏడుకొండలు,శివతేజ,డీ సిఆర్ బి ఇన్స పెక్టర్ హరిబాబు, పాఠశాల యజమాన్యం ప్రిన్సిపాల్ ఉ పేందర్, ఉపాధ్యాయులు,విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తి సీతారాం ఏచూరి

**- నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి**

నాగారం ఆగస్టు 13. నిజం చెపుతాంమార్క్సిస్టు మేధావి బహుముఖ ప్రజ్ఞశాలి సిపిఎం అఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ రాజ్యసభ సభ్యులు కామ్రేడ్ సీతారాం ఏచూరి దేశం గర్వించదగ్గ గొప్ప వ్యక్తిని సిపిఎం నాగారం మండల కన్వీనర్ దేవరకొండ యాదగిరి అన్నారు. బుధవారం సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా మండల పరిధిలోని డి. కొత్తపల్లి గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ లౌకిక విలువల కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం దేశ ఐక్యత కోసం నిరంతరం పరితపించిన గొప్ప నాయకుడు అని ఆయన కొనియాడారు. విద్యార్థి ఉద్యమాల నుండి దేశ రాజకీయాల్లో మహోన్నతమైన నాయకుడిగా ఎదిగారని ఆయన అన్నారు.దేశంలో మతోన్మాద



రాజకీయాలు ఎండగట్టడంలో పార్లమెంటరీ పార్లమెంటరీ ఏతర పోరాటాల్లో చెరగని ముద్ర వేసుకున్నాడని వారన్నారు.ఈ లాంటి మహానుభావుని ఆశయ సాధన కోసం మనందరం ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వీరయ్య, నాగలక్ష్మి,వెంకటమ్మ, మల్లమ్మ తదితరు పాల్గొన్నారు

# 14వ వార్డులో వన మహోత్సవ కార్యక్రమం

హుజూర్ నగర్ ఆగస్టు 13 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ పట్టణంలోని 14 వ వార్డులో వార్డించార్జ్ కోలపూడి యోహాన్ వార్డు ఆఫీసర్ మరియు పెద్దల చేతుల మీదుగా మహిళలకు మొక్కలు పంపిణీ చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమం ఈరోజు హుజూర్నగర్ పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో 14 వ వార్డులో ఇంటికో మొక్క పంపిణీ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో వార్డు ఇన్చార్జి కోలపూడి యోహాన్ మరియు పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటికో మొక్కను నాటాలని ఆరోగ్యవంతమైనస్వచ్ఛమైన గాలిని ఆస్వాదించాలని, చెట్లు పెంచడం ద్వారా పక్షులు ఇతర జంతువులు ప్రకృతిని ముందు తరాలకు కాపాడే వారమవుతామని మాట్లాడారుఇట్టి కార్యక్రమంలోవార్డు ఆఫీసర్ చంద్రకళఆర్పి ఇందిరాల నల్లిని, పెద్దలు నమోదు లక్ష్మాచారి, బండి నాగేశ్వరరావు, బండి సుధా.కోల్లపూడి సాగర్,



కోటేశ్వరరావుగౌర్రె నరసింహారావు, లిక్కి రామకృష్ణనరసింహారావు, మహిళలుఅంజమ్మ, అమృత, భద్రమ్మ, వెంకమ్మ, సుజాతపెద్ద బుజ్జి రోషమ్మ, మనమ్మ, సంధ్య సరోజనమ్మసైదమ్మ, లక్ష్మి, పాల్గొన్నారు

# నాగారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమం

**- పసునూరు మోడల్ స్కూల్లో నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా**

నాగారం ఆగస్టు 13.నిజం చెపుతాంనాగారం మండల పరిధిలోని పసునూరు మోడల్ స్కూల్ లో నషా ముక్త భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థులకు బుధవారం నాడు డ్రగ్స్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి నాగారం మండల ఎస్సై ఐలయ్య మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి వివరించారు, డ్రగ్స్ కి అలవాటు పడినవారు అనారోగ్యానికి గురవుతారని చెప్పారు అదేవిధంగా మీ పరిసర ప్రాంతాలలో డ్రగ్స్ కి సంబంధించి ఏమైనా సమాచారం ఉంటే టోల్ ఫ్రీ హెల్ప్ లైన్ నెంబర్ 14446 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని విదేశించి పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బల్గూరి చంద్రబాబు మాట్లాడుతూ ముఖ్యంగా యువత డ్రగ్స్ మరియు



చెడువసనాలకు గురవుతున్నారు అన్నారు విద్యార్థులు డ్రగ్స్ కు మరియు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని చెప్పారు. డ్రగ్స్ కు బానిస అయిన వారు చదువులో వెనకంజ ఉంటూ మానసిక రుగ్మతలకు గురవుతారన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సాధ్యం

**- కాంగ్రెస్ నాయకులు కసిరెడ్డి రాంరెడ్డి**

నాగారం ఆగస్టు 13. నిజం చెపుతాం కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు సాధ్యమని ఫణిగిరి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో నాగారం మండలంలోని ఫణిగిరి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా అందే మౌనిక కుటుంబానికి ముగ్గుపోసి, భూమి పూజ నిర్వహించినారు, ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మి పథకం, రైతు రుణమాఫీ, రైతు భరోసా, ఉచిత కరెంట్, సన్న బియ్యం, నూతన రేషన్ కార్డుల పంపిణీ, నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కట్టించుటకు మంజూరు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో



మాజీ ఎంపీటీసీ నాతి పద్మా వీరమల్లు గౌడ్, తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంపాల రవి, పిఎసిఎస్ డైరెక్టర్లు రావుల సత్తయ్య, పంది అవులయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల కరుణాకర్,నాతి వెంకన్న,మందుల వెంకన్న,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి వల్లాల భాను ప్రకాష్, గొడిశాల అనిల్, మామిడి కృష్ణయ్య, ఆకారపు సోమయ్య, ఎర్ర వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులు

హుజూర్ నగర్ ఆగస్టు 13 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా పాఠశాల ప్రవేశ పరీక్షలో భాగంగా హకీంపేట్, కరీంనగర్, అదిలాబాద్ నాలుగో తరగతి ప్రవేశానికి విద్యార్థిని, విద్యార్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి ఎంపిక విధానంలో భాగంగా నిర్వహించిన అర్హత పరీక్షలలో హుజూర్ నగర్ పట్టణానికి చెందిన పలువురు విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మొత్తం 320 మంది విద్యార్థులు ఈ పరీక్షలలో పోటీ పడగా సూర్యాపేట జిల్లా నుంచి మొదటి దశలోనే అర్హత పొందడం జరిగింది రాష్ట్రస్థాయి పోటీ పరీక్షలలో విజయం సాధించిన కోలపూడి శ్రీమాన్, పంగ శ్యామ్ కుమార్, కోలపూడి తమనలు పలువురు విద్యార్థులకు ఆదర్శప్రాయంగా నిలిచారు వీరిని పలువురు పట్టణ ప్రజలు అభినందిస్తూ రాష్ట్ర స్థాయిలో హుజూర్ నగర్ పట్టణాన్ని మొదటి




స్థాయిలో నిలిపి వారి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చారని శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ జన్మదిన వేడుకలు

నాగారం ఆగస్టు13. నిజం చెబుతాం సూర్యాపేట జిల్లా తిరుమలగిరి మండలం గుండెపురి గ్రామ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ గాయకుడు పాలకుర్తి శ్రీకాంత్ జన్మదిన వేడుకలలో %=జీ% ఫౌండేషన్ లో అనాధ ఆశ్రమం లో అన్నదాన కార్యక్రమం చేశారు తిరుమలగిరి మండలంలోని వారి మిత్రులు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు జన్మదిన వేడుకలలో దేశగాని శ్రీనివాస్, జలగం వేణు, చిర్రబోయిన సోమరాజు,మడిపల్లిఅశోక్, లింగన్న, రాజు, తదితరులు ఘనంగా నిర్వహించారు



Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# నేరేడుచర్ల లో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్ తేజస్ నందన్ లాల్ పవార్

సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల, ఆగస్టు 13 (నిజం చెపుతాం న్యూస్) భారీ వర్షాల నేపథ్యంలో జానపాడు రోడ్డు పై రాత్రి పూట ప్రయాణికులకి ఎలాంటి అపాయం జరగకుండా మున్సిపాల్టీ, పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించాలని అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బుధవారం సాయంత్రం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని జానపాడు రోడ్డు పెట్రోల్ బంక్ వద్ద వరద నీరు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా అవసరం ఉంటే రిలీఫ్ క్యాంపు లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అంతకుముందు నేరేడుచర్ల మండలం దిర్శించర్ల ఊర చెరువు అలుగును కలెక్టర్ పరిశీలించారు.తదుపరి గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఊర చెరువుకి వెళ్లే వాగు ని కలెక్టర్ పరిశీలించారు. ప్రజలని రాత్రి పూట బ్రిడ్జి దాటకుండా అప్రమత్తం చేయాలని పంచాయతీ సెక్రటరీ ని ఆదేశించారు. ప్రభుత్వ



కార్యాలయం లో రిలీఫ్ క్యాంపు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఆర్డీఓ శ్రీనివాసులు,మున్సిపల్ కమిషనర్ ఆశోక్ రెడ్డి,తహసీల్దార్ సైదులు, కవిత,ఇరిగేషన్ డి ఈ హరి కిషోర్, ఎస్సై రవీందర్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ లిస్టుల అవకతవకలపై రాహుల్ గాంధీ లేవనెత్తిన వాస్తవాలను బిజెపి జీర్ణించుకోలేక అక్రమ అరెస్టులకు పాల్పడుతుంది





శేర్లింగంపల్లి చందానగర్ ఆగస్టు 13 బుధవారం( నిజం చెపుతాం న్యూస్)

ఎలక్షన్ కమిషన్ తమ తప్పిదాలను సరిదిద్దుకోవాలని బిజెపి అక్రమ అరెస్టులను ఖండించిన శేర్లింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇది రాహుల్ గాంధీ వర్సెస్ నరేంద్ర మోడీ మధ్య యుద్ధం కాదు, ఇది కాంగ్రెస్ వర్సెస్ బిజెపి మధ్య పోరాటం కాదు,ఇది అధికార పక్షం మరియు ప్రతిపక్షం మధ్య ఉన్న సమస్య కాదు, ఎన్నికల సంఘం ఓటు చోరీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఎల్ఓపి నేత రాహుల్ గాంధీకి మద్దతుగా ఈరోజు చందానగర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద షేర్ లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐకమత్య కార్యక్రమంలో మాకు చివరి ఏడు ఎన్నికల ఓటర్ లిస్ట్ కావాలని ఈసీని డిమాండ్ చేస్తున్నాం లోక్సభ ఎన్నికల్లో జరిగిన ఓట్ల దొంగతనాన్ని ఈసీ దాచాలని చూసిన అది దాగదు అని లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వాక్యాలు ఇప్పుడు నిజం అని ప్రజలకు తెలుస్తుందని అన్నారు శేర్లింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జగదీశ్వర్ గౌడ్, రాజ్యాంగ పరిరక్షణ కోసమే ఈ ఉద్యమం ఓటు చోరీ సాక్షాలను జనం ముందుకు ఉంచిన ఘనత కాంగ్రెస్కే దక్కుతుందని ప్రతిపక్ష ఎంపీల అరెస్టు అమానీయం, అప్రజాస్వామీకం, ప్రజాస్వామ్య రీతిలో ర్యాలీ చేస్తే అరెస్టులు చేయడం దుర్మార్గం అని మండిపడ్డారు ఈ ఐకమత్య కార్యక్రమంలో ఎంబిసి డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జిరిపేటి జైపాల్ శేర్లింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దలు, కాంటెస్టెంట్ కార్పొరేటర్లు, ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ తెలంగాణ మెంబర్స్, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, మైనార్టీ సోదరులు, మహిళా కాంగ్రెస్ సోదరీమణులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ యు ఐ నాయకులు, సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# సేవా దృక్పథం కలిగిన కాంగ్రెస్ యువ నాయకుడు పార్టీకి రాజీనామా...

కేశంపేట ఆగస్టు 13 (నిజం చెపుతాం) కేశంపేట గ్రామానికి చెందిన యువ నాయకుడు తలసాని పవన్ కుమార్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు తెలిపారు. గత కొంతకాలంగా గ్రామంలో వివిధ సేవా కార్యక్రమాలతో నిత్యం ప్రజల్లో ఉంటూ గ్రామస్తుల మన్ననలు పొందాడు. పార్టీలో చురుగ్గా ఉంటూ అభివృద్ధి కోసం ఆకాంక్షించే యువకుడు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడం పట్ల కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో యువతకు సరైన ప్రాధాన్యం లభించకపోవడంతోనే కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తలసాని పవన్ కుమార్ రెడ్డి మీడియాకు తెలియజేశారు.



# తొమ్మిదిరేకుల గ్రామ ప్రజలకు విజ్ఞప్తి కేశంపేట మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి కల్వకోలు తిరుపతి

కేశంపేట ఆగస్టు 13 (నిజం చెపుతాం) కేశంపేట మండలంలో తొమ్మిది రేకుల గ్రామానికి చెందిన యువ బిజెపి నాయకుడు తిరుపతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలు రానున్న 3 రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు,గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు గ్రామం లో శిథిలావస్థలో ఉన్న ఇండ్లు కూలిపోయే అవకాశం ఉంది కావున అలాంటి ఇండ్లలో ఎవరు కూడా ఉండవద్దు . అలా ఎవరైనా అలా ఎవరైనా మట్టి గోడలు ఉన్న ఇండ్లలో ఉంటే గ్రామ పంచాయితీ కార్యాలయం లో సమాచారం ఇవ్వాలనిగ్రామ ప్రజలకు తెలియజేశారు.



# విద్యార్థులకు రెయిన్ కోట్ల పంపిణీ

శేరిలింగంపల్లి, ఆగస్టు 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి మండల పరిధిలోని మాదాపూర్ లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాల విద్యార్థులకు కేర్ గుడ్ ఫౌండేషన్ సంస్థ పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత వాతావరణ పరిస్థితులు దృష్ట్యా 250 రైన్ కోట్స్, నో ఫౌండర్ శ్రీనివాస్, కొల్లిపార,అన్విత, కొల్లి పార నేత్ర,, కొల్లిపార పాత్రి అగర్వాల్ లు విద్యార్థులకు పంపిణీ చేశారు.. అదేవిధంగా రాబిన్ హుడ్ ఆర్మీ పిల్లలకు టై, బెల్టులు మరియు పండ్లు పంపిణీ చేశారు. దాతలు పిల్లల తల్లిదండ్రుల కన్నా మెరుగ్గా ఆలోచించి ఉన్నతంగా ఎదగాలని ఆరోగ్యపరంగా, క్రమశిక్షణతో మంచి ఫలితాలు సాధించాలని తలంపు చేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో సుధారాణి, లీలాదేవి, జి బాలమని, లక్ష్మీదేవి, రాజగోపాల్ రెడ్డి, ప్రసాద్, ప్రేమ్ కుమార్, సారిక, నవ్య మరియు ఏఏపిసి చైర్ పర్సన్ శ్రీమతి శాంతి అర్జున్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా సాయి నందన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు





శేరిలింగంపల్లి, ఆగస్టు 13 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు శేరిలింగంపల్లి మసీద్ బండ ప్రాంతంలోని బిఆర్ఎస్.... పార్టీ కార్యాలయంలో పార్టీ లో సీనియర్ నాయకుడు సాయి నందన్ ముదిరాజ్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సాయి నందన్ కి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మారబోయిన రవి యాదవ్ శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు దీర్ఘాయుష్షు మరియు ఆరోగ్యం తో నిండు నూరేళ్లు చల్లగా బతకాలని ఆ భగవంతుడిని అమ్మవారిని కోరుకుంటున్నామని రవి యాదవ్ తెలియజేశారు. ఈ శుభ సందర్భంగా సాయి నందన్ ముదిరాజ్ మాట్లాడుతూ నా జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా జరిపిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు. నా పుట్టినరోజు ఇంత ఘనంగా ప్రత్యేకంగా చేసిన మా అన్న మరబోయిన రవి యాదవ్ కి నా హృదయపూర్వక ధన్యవాదములు అన్న. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ యాదక్, శ్రీశైలం యాదవ్, గడ్డం శ్రీనివాస్, స్వామీనాథ్,వడే శ్రీనివాస్,మల్లేష్ ముదిరాజ్,కొండకల శ్రీనివాస్,నవీన్ గౌడ్,మున్నా,డాక్టర్ రవి,పవన్, మహేష్, స్వామి, బుయ్య మల్లేష్ గౌడ్, జమ్మయ్య, పవన్,రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమ్ నగర్ లో పర్యటించిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్

అంబర్పేట్: జూలై13( నిజం చెపుతాం ) కార్పొరేటర్ స్థానిక బస్తి ప్రజలతో కలిసి బాపు నగర్ లో పర్యటించిన సందర్భంగా మంచి నీటి వాల్ లిక్ అవ్వడంతో నీరు వృథాగా పోతుండడం గమనించి వెంటనే సంబంధిత అధికారులకు పిలిపించి వాల్ లికేజీని బాగు చేయించడం జరిగింది,మరియు ప్రేమ్ నగర్ లో 600%ఎఎ% డ్రైనేజ్ పైప్ లైన్ నిండి పోవడం తో సంబంధిత అధికారులకు తెలియజేసి వీలైనంత త్వరగా లైన్ క్లీన్ చేయాలని తెలియజేశారు,వర్షాకాలంలో పూడిక తీత పనుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ ఏఈ ప్రదీప్ కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు సలీమ్,సంతోష్ చారి,రాహుల్ ముదిరాజ్,స్థానిక బస్తి ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# హామీలు నెరవేర్చని ప్రభుత్వానికి ఓటు ద్వారా గుణ పాఠం చెపుతాం

**- తెలంగాణ బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పోశెట్టి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 13 నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో విఫలమై, పార్టీపరంగా 42. శాతం రిజర్వేషన్ల ను అమలు జర్పిస్తానిక ఎన్నికలు నిర్వహించితే, స్తానిక ఎన్నికలల్లో ఓటు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ నికి గుణ పాఠం చెప్పి తీరుతారని, తెలంగాణ బీసీ ఉద్యమ వేదిక రాష్ట్ర కో ఆర్డినేటర్ సుంకేట పోశెట్టి బుధవారం భైంసా పట్టణంలో పాత్రికేయులతో మాట్లాడుతూ, తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం 69. శాతం రిజర్వేషన్ల 9. వ సెడ్యూల్ లొ చేర్చి గత పాతికేళ్ల నుండి అమలు చేస్తున్న విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలుసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో, అన్ని వర్గాల వారికి ఇచ్చిన హామీలు, సంక్షేమ పథకాలు అమలు చేయలేని ఇ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం బీసీ ల మీద నిజాయతీ చిత్త శుద్ధి ఉంటె, అగ్రకుల పేద ల కోసం ఇ. డబ్ల్యూ. ఎస్ పేరు మీద అమలు చేస్తున్న 10. శాతం రిజర్వేషన్ల లొ ముస్లిం లు ఉన్నారు. కావున బీసీ ప్రజల సంక్షేమం కోరే కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఇ. డబ్లు. ఎస్. రిజర్వేషన్లనురద్దుచేయాలని, పో శెట్టి డిమాండ్ చేశారు లేని ఎడల స్తానిక ఎన్నికలల్లో బీసీ ప్రజలసంక్షేమం కోసం స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేసి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వలను అధికారం లోకి రాకుండాఓడించి తీరుతామని ఆయన అన్నారు.

# పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టం

**- రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ డా.చంద్రశేఖర్ రెడ్డి.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ఆగస్టు 13 (నిజం చెపుతాం) పాలనలో పారదర్శకత కోసమే సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ డా. చంద్రశేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో పీఐవో అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు పర్వీన్, భూపాల్, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ లతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో నిర్మల్ ఒకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సమయానికి, పూర్తి సమాచారాన్ని అందించాలి అని సూచించారు. %=<×% దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితి లోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. సమాచారాన్ని దాచిపెట్టడం, తప్పుడు సమాచారం ఇవ్వడం వంటి చర్యలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. %=<×% చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. ప్రభుత్వ శాఖలు పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. నిర్మల్ జిల్లాలో ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలోని అన్ని పీఐవో అధికారులు చట్టపరమైన నిబంధనలను పూర్తిగా అనుసరించాలి



అని పేర్కొన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు పర్వీన్, భూపాల్ మాట్లాడుతూ, ఆర్టీఐ చట్టం సక్రమంగా అమలు చేయాల్సిన బాధ్యత పీఐవో, ఏపీఐవోలదేనన్నారు. కమిషన్ ఏర్పాటు తర్వాత 18 వేల కేసుల్లో 2300కుపైగా పరిష్కరించామన్నారు. అనంతరం స.హ. చట్టంపై సందేహాలను నివృత్తి చేశారు. సదస్సులో పీఐవో అధికారులకు సమాచార హక్కు చట్టం నిబంధనలు, దరఖాస్తుల పరిష్కార విధానం, అప్పీల్ ప్రక్రియపై పవర్ పెయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్లుప్తంగా వివరించారు. అనంతరం కమిషనర్లను జ్ఞాపికలతో కలెక్టర్, అధికారులు సత్కరించారు.సమావేశానికి ముందు కలెక్టరేట్ ప్రాంగణంలో కమిషనర్లు, కలెక్టర్ మొక్కలు నాటి నీరుపోశారు.సదస్సు అనంతరం, రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో వివిధ సమాచార హక్కు దరఖాస్తులు, అప్పీల్స్‌పై ఇయరింగ్ (విచారణ) నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, వివిధ శాఖల అధికారులు, పిఐఓ లు, ఎపిఐఓలు, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష**



జన్నారం,ఆగస్టు 13,(నిజం చెపుతాం) జన్నారం మండలంలోని గ్రామపంచాయతీల పరిధిలో ఎగువ ప్రాంతాలలో భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పశువుల కాపరులు మత్స్యకారులు, కూలీలు వాగులు దాటి వెళ్ళేటప్పుడు ప్రమాదాలు జరిగే పరిస్థితి ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకొవలని జన్నారం మండల ఎస్సై గొల్లపల్లి అనూష తెలియజేశారు.అత్యవసర పరిస్థితులు ఎదురైతే పోలీస్ వారిని సంప్రదించాలని సూచించారు.కడెం ప్రాజెక్టు నుండి నీటి విడుదల గోదావరికి వదులుతున్నందున గోదావరి కి సమీపాన ఉన్న కలమడుగు,ధర్మారం,బాదంపల్లి, చింతగూడ,తపాలపూర్, గ్రామస్తులు గోదావరి నీటి ప్రవాహం దగ్గరికి వెళ్ళకూడదని అన్నారు. ముఖ్యంగా పొలాల వద్దకు వెళ్లే రైతులు విద్యుత్ తీగలు పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. పెద్దలు గుర్తించి చిన్నపిల్లలు వర్షానికి బయటకు రాకుండా చూడాలి అని, వర్షం కురుస్తున్న పరిస్థితిలో పిడుగులు వేసే అవకాశం ఉన్నందున,తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వ్యవసాయ పనులు చేసే కూలీలు రైతులు వర్షానికి చెట్ల క్రింద ఉండకూడదని,అత్యవసర పరిస్థితి ఉంటే మాత్రమే బయటకి వెళ్లాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష సూచించారు...

# టైగర్ జోనులో భారీ వాహన రాకపోకలను ప్రారంభించిన ఎమ్మెల్యే !






జన్నారం,ఆగస్టు 13,(నిజం చెపుతాం న్యూస్) కవ్వాల టైగర్ రిజర్వులో భారీ వాహనాల రాకపోకలను ఖానాపురం ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.మంచిర్యాల జిల్లా జన్నారం అటవీ డివిజనల్ పరిధిలోని తపాల్ పూర్ ఫారెస్ట్ చెక్ పోస్ట్ వద్ద బుధవారం మధ్యాహ్నం ఎమ్మెల్యే బొజ్జు పటేల్ భారీ లారీకి పచ్చ జెండా ఊపి, ₹.150 తీసుకొని రసీదు ఇచ్చి, ప్రారంభించిన 16 టైర్ల లారీలోనే అక్కడి నుంచి జన్నారం వరకు కూర్చొని ప్రయాణించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అనుమతులు వచ్చినందున భారీ వాహనాలను మోటారు వాహన చట్టానికి లోబడి నడుపాలన్నారు.భారీ లారీలు ప్రతిరోజు ఉదయం 6 నుంచి రాత్రి 9 గంటలకు మాత్రమే నడపాలని,వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం నిబంధనలకు లోబడి తక్కువ స్పీడ్ తో వాహనాలను నడిపించాలని ఆయన చెప్పారు. అటవీ మార్గంలో భారీ లారీలు నడుస్తున్నందున వన్యప్రాణులకు హాని కలిగించకూడదని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేను పలువురు సన్మానించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీఎఫ్ఓ శివ్ఆశిష్ సింగ్,జన్నారం ఇన్చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి.సుష్మారావు, పలువురు కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం

**- పది సంవత్సరాలు పోరాటం చేసి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకున్నాం.**



పాలేరు, ఆగస్టు 13 ( నిజం చెపుతాం న్యూస్)నేలకొండపల్లి లో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ రెవెన్యూ సమాచార శాఖ మంత్రి క్యాంప్ ఇంచార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో 9 మంది శాసనసభ కు ఎన్నికయ్యారన్నారు. ఖమ్మం జిల్లాకు రాష్ట్ర మంత్రి వర్గంలో పెద్ద పీట వేశారని పేర్కొన్నారు. మంత్రులు ప్రాతినిధ్యం వహిస్తున్ననియోజకవర్గాల్లో వందకు వంద శాతం అన్ని గ్రామాలు గెలవాలన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్ర లో ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని ప్రయత్నం చేసామని, కేంద్ర ప్రభుత్వం అడ్డుకుంటుందన్నారు,పార్టీ నిర్ణయం ప్రకారంరిజర్వేషన్లు ఉంటాయని,పాలేరు లో కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకత్వం ఉందన్నారు. ఇంకా 500 మందికి అనేక పదవులు త్వరలో రాబోతున్నాయి,పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి పాలించింది.18 నెలల కాంగ్రెస్ పాలనలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు,పొంగులేటి శ్రీనివాసరెడ్డి భూభారతి చట్టం తీసుకొచ్చి రైతుల సమస్యలు తీర్చాడని అన్నారు,చిన్న చిన్న విభేదాలు ఉన్న పార్టీ లో పదవులు లేకపోయినా అందరూ కలిసి పని చేయాలి. అధికారం ముఖ్యం కాదు ప్రజల కోసం మనం పని చేయాలి. పార్టీ ఎవర్ని నిలబెట్టిన గెలిపించుకోవాలి.పని చేసుకుంటూ పోతే పదవులు అవే వస్తాయన్నారు. నియోజకవర్గం లోనే కాకుండా ఖమ్మం జిల్లాలో అత్యధిక శాతం స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. ఈ యొక్క కార్యకర్తల సన్నక్క సమావేశంలో ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వల దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణ, రాయల నాగేశ్వరావు, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు, మండల నాయకులు గ్రామ నాయకులుజిల్లా నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత



పాలేరు, ఆగస్టు 13 ( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం కు చెందిన బాధితులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులను అందించిన కాంగ్రెస్ జిల్లా నాయకులు కొడాలి గోవిందరావు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న గ్రామ శాఖ అధ్యక్షుడు కొచ్చేర్ల శ్రీనివాసరావు, మాజీ ఉ ప సర్పంచ్ వడ్లమూడి నరసయ్య, నాయకులు కొమ్మినేని విజయ్, మేకల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి.శంకర్రావు,నిఅభినందించిన ఎస్పీ రోహిత్ రాజ్



భద్రాచలం ఆగస్టు 13 (నిజం చెపుతాం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి.కేరళ రాష్ట్రంలో ఆగస్టు 2 నుండి 7 వరకు నిర్వహించిన జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్రావుని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అభినందించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసులో హార్ట్ బైపాస్ సర్జరీ సైతం లెక్కచేయకుండా ఆరు నెలల అనతి కాలములోనే జిల్లా, రాష్ట్ర స్థాయిలను అధిగమించి, జాతీయ స్థాయిలో నాలుగు బంగారు పతకాలను గెలుచుకొని చరిత్ర సృష్టించిన ఘనత భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు డివి శంకర్ రావు అని తెలిపి పవర్ లిఫ్టింగ్ ఇండియా చరిత్రలో ఒక కొత్త అధ్యాయాన్ని సృష్టించారని తెలిపారు. అంతేకాకుండా ఆరోగ్య సమస్యలు జీవితాన్ని నిర్వచించలేవని,బలానికి వయసు అడ్డు కాదని, సంకల్పం అడ్డంకులను మైలురాళ్లుగా మారుస్తుందని తెలిపారు. ఈ విజయం వృద్ధాప్యానికి పరిమితం కాకుండా కొత్త అవకాశాలుగా చూడాలని సందేశాన్ని అన్ని వయసుల వారికి అందిస్తుందని తెలిపారు.

# గురుకులాన్ని సందర్శించిన జి సి సి చైర్మన్





భద్రాచలం బెస్ట్ 13 (నిజంచెపుతాం న్యూస్ )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాచలం పట్టణంలో గిరిజన గురుకుల బాలికల (సి ఓ ఈ) కళాశాలను బుధవారం ఉదయం తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కోట్నాక తిరుపతి సందర్శించారు. తొలుత భోజనశాలకు వెళ్లి వండిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థినిలతో కలిసి అల్పాహారం తీసుకొని విద్యార్థులతో మాట్లాడారు. వంటశాలను, స్టాక్ రూములను పరిశీలించి వంట సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం సి ఓ ఈ విద్యార్థినులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. భోజనంలో, విద్యాపరంగా వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ తో పలు సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి పెద్దపీట వేస్తుందని, గతంలో కంటే మెరుగైన విద్యను అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పూర్తిస్థాయిలో పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. గతంలో విద్యా సంవత్సరం ప్రారంభం తర్వాత చాలా ఆలస్యంగా పుస్తకాలు, దుస్తులు వచ్చేవని ఇప్పుడు పాఠశాల మొదటి రోజే అవన్నీ విద్యార్థులకు అందించడం చాలా సంతోషకరమన్నారు. గతంలో మెస్ చార్జీలకంటే సుమారు నలభై శాతం అదనంగా చెల్లించడం వలన పిల్లలకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన భోజనం అందించేందుకు వీలు ఉంటుందని అందుకు కళాశాల ప్రిన్సిపల్, వార్డెన్ లు పూర్తిస్థాయిలో పిల్లలకు భోజనం అందించేందుకు తగు చొరవ తీసుకోవాలన్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున పిల్లల హాస్టల్ కిటికీలకు తప్పనిసరిగా మెస్ లు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల పూర్తిస్థాయిలో ఆరోగ్య సిబ్బంది అవగాహనతో పనిచేయాలని, మందులన్నీ సక్రమంగా అందుబాటులో ఉంచుకోవాలని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని విద్యార్థులు మంచిగా చదువుకొని భవిష్యత్తులో మరెన్నో శిఖరాలు అధిరోహించి, చదువుకున్న కళాశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని, ఉన్నత స్థానాలలో నిలవాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థినిలు పలు సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చారని వీటిలో కొంతమంది లెక్చరర్లు లేకపోవడం వలన సబ్జెక్టులు కోల్పోతున్నామని చెప్పారని దానికి సంబంధిత అధికారులతో మాట్లాడి సబ్జెక్టు అధ్యాపకులను నియమించేందుకు తగు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిసిసి డివిజనల్ మేనేజర్ సమ్మయ్య, భద్రాచలం డిపో మేనేజర్ జయరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తెల్లం నరేష్, మానవ హక్కుల పరిరక్షణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్, కాటిబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు.

# యువత దేశానికి ఆదర్శంగా నిలవాలి

**- ఎస్సై జి. హరిత**



పాలేరు, ఆగస్టు 13 ( నిజం చెపుతాం న్యూస్)యువత దేశానికి ఆదర్శంగా నిలవాలని ముదిగొండ ఎస్సై జి. హరిత అన్నారు. స్థానిక ముదిగొండ పోలీస్ స్టేషన్ సిఐ వడ్డేపల్లి మురళీ ఆదేశాల మేరకు మాదక ద్రవ్యాలు గంజాయి, మత్తు పదార్థాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ పై ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఎస్సై జి. హరిత ఈ అవగాహన సదస్సులో మాట్లాడుతూ మాట్లాడుతూ గంజాయి, మత్తు పదార్థాలు, మహిళలపై నేరాలు, సైబర్ క్రైమ్ నిర్మూలన కొరకు ప్రజలు అందరూ సహకరించాలని అన్నారు. సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి కాపాడవచ్చన్నారు. ఎవరైన గంజాయి, మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అమె కొరారు. సమాచారం అంధించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. సైబర్ క్రైమ్ పై మాట్లాడుతాఉ దేశంలో సాంకేతిక రంగంలో ఉద్యోగం వార్తలు వస్తున్న నేపథ్యంలో ప్రజలు వ్యాపారులు టెక్నాలజీని వినియోగిస్తున్నారు. దీన్ని ఆసరగా చేసుకుని సైబర్ నేరగాళ్లు పలు రకాల ఆర్థిక లావాదేవీలపై కన్నేసి సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వాటిని తగ్గించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో సైబర్ నేరాలను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్లు 1930, 1098 డయల్ 100, 112 లకు సైబర్ నేరాల బాదితులు పిర్యాదు చేయండి. బాదితులు ఏలాంటి భయాందోళన లేకుండా నేరుగా పిర్యాదు చేస్తే సత్వరమే న్యాయం చేస్తామన్నారు. ఈ అవగాహన సదస్సులో పోలీస్ సిబ్బంది లక్ష్మణ్, ఉమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.బి

# ముదిగొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పల్లెపొంగు రాజశేఖర్ బిఎస్పి పార్టీ మండల మాజీ అధ్యక్షులు**



పాలేరు, ఆగస్టు 13 ( నిజం చెపుతాం న్యూస్ )భారీ వర్షాల కారణంగా ముదిగొండ మండలంలోని పలు గ్రామాలలో వాగులు, వంకలు, చెరువులు పొంగి ప్రవహించే పరిస్థితులు ఏర్పడుతున్నాయి.రహదారులు నీటితో నిండిపోవచ్చని ప్రభుత్వం ముందస్తు హెచ్చరిక ఇవ్వడం జరిగింది, కనుక ప్రజలు మరియు వృద్ధులు, చిన్నపిల్లలు, బయటికి రాకుండా అత్యంత జాగ్రత్తగా ఉండాలి.సెల్ఫీల కోసం ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లి ప్రాణాలతో చెలగాటం ఆడకూడదని, ఉధృత ప్రవాహం ఉన్న చోట్లకు చేరరాదని సూచించారు.వాగులు, వంకల వద్దకు చేపల వేటకు జాలర్లు వెళ్లకూడదు. పశువులను కాయడానికి వాగులు, చెరువుల దగ్గరకు తీసుకెళ్లకుండా జాగ్రత్త వహించాలని కోరారు.అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకూడదని, సాధ్యమైనంత వరకు ఇళ్లలోనే ఉ ండాలని ప్రజలకు సూచించారు.బివర్షాల వల్ల ప్రమాదకరంగా మారే ప్రాంతాల్లో ఎలాంటి విపత్తులు జరుగకుండా మండల పోలీసులు మరియు ఇతర శాఖల అధికారులు సమన్వయంతో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరుతున్నాను.

# జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలి

**- భారీ వర్షాలపై కలెక్టర్లతో మాట్లాడిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**




పాలేరు, ఆగస్టు 13 ( నిజం చెపుతాం న్యూస్ )రాష్ట్రంలో కురుస్తోన్న భారీ వర్షాలతో జనజీవనానికి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆయా జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. మరో నాలుగు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉ ండాలన్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలకు అనుగుణంగా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. లోతట్టు, వరద ముంపు ప్రాంతాల్లో ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా విపత్తుల నిర్వహణా శాఖ ఆయా జిల్లాల్లో ఇరిగేషన్, విద్యుత్, పంచాయితీరాజ్, రహదారులు, పోలీస్ విభాగాలను సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని సూచించారు. జిల్లా కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు నిరంతరం పనిచేసేలా చూడాలన్నారు. అసాధారణ వర్షాలు కురుస్తోన్న హనుమకొండ, వరంగల్ , జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి తదితర జిల్లాలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. ప్రజలతో నేరుగా సంబంధం ఉండే రెవెన్యూ విభాగం నిరంతరం పని చేయాలని, జనజీవనానికి ఆటంకం లేకుండా చూడాలని అధికారులను మంత్రి ఆదేశించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎప్పటికప్పుడు వరంగల్, ఖమ్మం జిల్లాల పరిస్థితిని తెలుసుకుంటున్నారు. ఓ వైపు అధికారులను అప్రమత్తం చేస్తూ వారికి దిశా నిర్దేశం చేస్తున్నారు. ఎలాంటి ప్రాణ నష్టం జరక్కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో ఆయా జిల్లాల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు.

# శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే



భద్రాచలం గెస్ట్ 13(నిజం చెపుతాంన్యూస్) భద్రాద్రి కొత్తగూడెంజిల్లా:వాజేడు మండలం ఆశ్రమ పాఠశాల నందు ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, ఆశ్రమ బాలుర పాఠశాల నందు నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ సరస్వతీ దేవి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగలని మనసారా కోరారు.అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు,ని శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హర్ ఘర్ తిరంగ" ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించుకున్న 212 బెటాలియన్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రతినిధి, సత్యనారాయణ ఆగస్టు 12, (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హర్ ఘర్ తిరంగ" ప్రచారాన్ని 212 బెటాలియన్ఎంతో ఉత్సాహంగా జరుపుకుంది. స్థానిక గ్రామస్తులు ,పాఠశాల పిల్లలలో ఐక్యత, దేశభక్తి మరియు జాతీయ గర్వాన్ని పెంపొందించడం ఈ ప్రచారం యొక్క లక్ష్యం. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ జెండా మార్చ్ ర్యాలీలో 212 ,141 బిఎన్ సిఆర్‌పిఎఫ్, సివిల్/ట్రాఫిక్ పోలీసులు, గ్రామస్తులు ఎయుపిఎస్, కూనవరం బాలికల స్కూల్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వేడుకల వైభవానికి తోడు, ఎంఆర్ఓ కార్యాలయం ఏటపాక వరకు పాదచారుల ర్యాలీ జరిగింది. అదే ఉత్సాహంతో ఏటపాక నుండి భద్రాచలం వరకు బైక్ ర్యాలీ కూడా నిర్వహించబడింది, ఇది కార్యక్రమం యొక్క వైభవాన్ని దేశభక్తి ఉత్సాహాన్ని పెంచింది. స్థానిక దుకాణాలు ఇళ్లపై త్రివర్ణాలను ఎగురవేశారు, ఈ ప్రాంతంలో దేశభక్తి యొక్క పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన సెల్ఫీ పాయింట్లు కూడా ప్రజలకు ఆకర్షణ కేంద్రంగా మారాయి, ఇక్కడ చాలా మంది ఈ ప్రత్యేక దినోత్సవాన్ని కెమెరాలో బంధించారు.ఈ కార్యక్రమాన్ని 212 బెటాలియన్ కమాండెంట్ దీపక్ కుమార్ శ్రీవాస్తవ ప్రారంభించారు. ఈ సందర్భంగా, సెకండ్ కమాండ్ ఆఫీసర్ దినేష్ కుమార్‌బీ డిప్యూటీ కమాండెంట్ అజయ్ ప్రతాప్ సింగ్‌బీ డిప్యూటీ కమాండెంట్ గౌరవ్ శర్మబీ ఇతర అధికారులు, సబార్డినేట్ అధికారులు మరియు జవాన్లు పాల్గొన్నారు. ఐపీఎస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ విక్రాంత్ కుమార్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.సాధారణ ప్రజల చురుకైన భాగస్వామ్యం మరియు దేశభక్తి ప్రదర్శనలు ఈ కార్యక్రమాన్ని చాలా విజయవంతం చిరస్మరణీయంగా మార్చాయి.

# తమ వ్యాపార సముదాయాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి






**- జిల్లా వ్యాప్తంగా ఉన్న జ్యువెలరీ వ్యాపారస్తులతో సమావేశాన్ని ఏర్పాటు**

**- వారికి పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ ఆగస్టు 13 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో ఉన్న జ్యువెలరీ షాప్ యజమానులతో సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశాన్ని కొత్తగూడెం పట్టణంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో గల జ్యువెలరీ షాపుల యజమానులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ వారికి పలు సూచనలు చేశారు.బంగారు నగల దుకాణాల యజమానులు వారి దుకాణాలలో మరియు పరిసర ప్రాంతాల్లో పకడ్బందీగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా దొంగతనాలను నివారించవచ్చని తెలిపారు.దొంగతనాలకు పాల్పడిన నిందితుల వద్ద నుండి ఆభరణాలను కొనుగోలు చేయకూడదని,ఎవరైనా దొంగసొత్తును కొనుగోలు చేస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు.వ్యాపారస్తులు దొంగతనాలు జరగకుండా అరికట్టడానికి పోలీసు వారు సూచనలను పాటిస్తూ జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు.ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సంఘటనలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. బంగారు నగలు వ్యాపారస్తులు తమ దుకాణాల పరిసరాలలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.తమ తమ దుకాణాలలో పనిచేసే వ్యక్తుల గురించి,వారి ప్రవర్తన గురించి పూర్తి వివరాలు తెలుసుకొని మాత్రమే వారిని పనిలో పెట్టుకోవాలని సూచించారు.తమ దుకాణాల చుట్టుపక్కల ప్రాంతాల్లో నివసించే వారి కదలికలపై కూడా సరైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు.ఎక్కువ మొత్తంలో బంగారు ఆభరణాలను తమ దుకాణాలలో ఉంచవలసి వచ్చినప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.తమ వ్యాపార సముదాయాల వద్ద సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకొని రాత్రి వేళల్లో గస్తీని పెంచుకోవాలన్నారు.ఇప్పటివరకు జిల్లాలో జరిగిన పలు దొంగతనాల కేసుల్లో సీసీటీవీ కెమెరాల ఆధారంగా మరియు పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఆధారంగా నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేకూర్చడం జరిగిందని అన్నారు.దొంగతనాలు జరగకుండా ప్రతి ఒక్కరూ ముందస్తు జాగ్రత్తలు తీసుకుని పోలీసు వారికి సహకరించాలని కోరారు.అనంతరం ఈ సమావేశంలో పాల్గొన్న బంగారు నగల దుకాణాల యజమానుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్,ఇల్లందు డిఎస్పి చంద్ర భాను,కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,మణుగూరు డిఎస్పి రవీందర్ రెడ్డి,పాల్వంచ డిఎస్పీ సతీష్ కుమార్,సీసిఎస్ సీఐ రమాకాంత్, చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు, కొత్తగూడెం 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్, 1టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,3టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ మరియు ఇతర పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 13 (నిజం చెపుతాం) నేడు ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల వనపర్తి నందు మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ విద్యార్థినీలకు చేయించటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పి. ఆనంద్, సీనియర్ అధ్యాపకులు శ్రీమతి రాజి, కవిత, సరోజ,స్టూడెంట్స్ కౌన్సిలర్ టి. యాదగిరి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కరుణాకర్ గౌడ్,రాములు నాయక్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఆగస్టు 26 న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




రామగుండం ఆగస్టు 13,(నిజం న్యూస్)ఆసక్తి గల నిరుద్యోగులు ఆగస్టు 26 అవగాహన సదస్సు సద్వినియోగం చేసుకోవాలిటామ్ కామ్ ఉపాధి అవకాశాల పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్ఆగస్టు 26 న విదేశాల్లో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలంగాణ ఓవర్సీస్ మాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్) ద్వారా, రాష్ట్ర యువతకు సురక్షితమైన చట్టబద్ధమైన విదేశీ ఉపాధి అవకాశాలను కల్పించడం జరుగుతుందని అన్నారు.టామ్‌కామ్ విదేశీ నియామకదారులతో అనుసంధానం చేసి, అవసరమైన డాక్యుమెంటేషన్, శిక్షణ,ప్లేస్‌మెంట్ వంటి సదుపాయాలు అందిస్తోందని కలెక్టర్ తెలిపారు.జపాన్ లో ప్రస్తుతం నర్సింగ్ కేర్ (రూ.14%-%16 లక్షలు వార్షిక ప్యాకేజ్), జర్మనీ లో ఎలక్ట్రిషియన్ ( రూ.32.76%-%34.80 లక్షలు వార్షిక ప్యాకేజ్), ఇజ్రాయెల్ లో కన్స్‌ట్రక్షన్ వర్కర్: (రూ.19.20 లక్షలు వార్షిక ప్యాకేజ్),ఫిజీ %-% ఫిట్టర్ / ఎలక్ట్రిషియన్ /సర్వీస్ టెక్నీషియన్(రూ.6 -10 లక్షలు వార్షిక ప్యాకేజ్) గ్రీస్ హౌస్‌కీపింగ్ / వెయిటర్ / ఎలక్ట్రిషియన్ / మేసన్ (రూ.12 లక్షలు వార్షిక ప్యాకేజ్),ఇతర అవకాశాలు పోర్చుగల్, యుఏఈ దేశాల్లో అందుబాటులో ఉన్నాయని అన్నారు.ఆగస్టు 26 న,పెద్దపల్లి కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాల పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఆసక్తి గల అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకొని టామ్ కామ్‌లో నమోదు చేసుకోవాలని కలెక్టర్ కోరారు టామ్‌కామ్‌కి దరఖాస్తు చేసుకోవడానికి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని, జనరల్ మేనేజర్,జిల్లా పరిశ్రమల కేంద్రం,గది నం.231ఆగస్టు 26 వరకు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# వార్డులోని రోడ్డుకు వెంటనే మరమత్తులు చేపట్టండి



రామగుండం ఆగస్టు 13, (నిజం న్యూస్) ప్రభుత్వాలు మారిన,ప్రభుత్వ అధికారులు మారిన,మా సమస్యకు పరిష్కారం ఎప్పుడు..?? స్థానిక ప్రజలుపెద్దపల్లి జిల్లా,అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామం గ్రామపంచాయతీ పక్కన ఉన్నటువంటి వీధి గల్లీలో ని రోడ్డు వర్షం కురవగానే బురద మాయంతో వీధుల నుండి ప్రజలు వెళ్లాలంటే వరదలో..బురదలో నుండి వెళ్లడం జరుగుతుంది. అలాగే రాత్రిపూట బైకులపై, నడకతో గాని వెళ్లాలంటే ఆ గుంతలలో వరద నీరు ఉండడంతో ఆ గుంతలు కూడా గుంతలు కనబడపోవడంతో రాత్రి నడవాలన్నా,ప్రయాణం చేయాలన్నా ఆదమరిస్తే అధోగతి అన్న విధంగా ఆ గోతులలో పడడం జరుగుతుంది.ఇలాగే ఆ గల్లీలోని,ప్రజలు గత కొద్ది సంవత్సరాల నుండి ఈ పరిస్థితిని ఎదుర్కోవడం జరుగుతుంది.ఈ సమస్యను గత కొద్ది సంవత్సరాల నుండి, ప్రభుత్వ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న మా మోర పట్టించుకోవడంలేదని తక్షణమే మా సమస్యను ప్రభుత్వ అధికారులు స్పందించి మా సమస్యకు పరిష్కారం చేయాలని స్థానిక ప్రజలు వారి ఆవేదనను వ్యక్తం చేశారు.

# గణేష్ ఉత్సవ కమిటీ సమావేశం...



జడ్చర్ల ఆగస్టు 13, (నిజం చెపుతాం) మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేయనున్న వినాయక మంటపాల నిర్వాహకులతో జడ్చర్ల కన్యకాపరేశ్వరి దేవాలయంలో వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సన్నాహక సమావేశ%శీ% ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశం లో సభ్యులు వారి వారి అభిప్రాయం వ్యక్తం చేశారు ప్రతి ఏడు మాదిరిగా ఈ సంవత్సరం ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, నేతాజీ చౌక్ వద్ద ఘనంగా వేదిక ఏర్పాటు చేయాలని,నాగసాల వద్ద నిమజ్జనం చేయాలని తీర్మానించారు ఈ కార్యక్రమంలో విహెచ్ పి నాయకులు జగపాల్ రెడ్డి, ఉత్సవ కమిటీ నాయకులు,బారాస నాయకులు పాలది రామ్మోహన్, ఉత్సవ కమిటీ నాయకులు, తెరాస నాయకులు బాధేపల్లి రంజిత్ బాబు, ఉత్సవ కమిటీ నాయకులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ది బాలకృష్ణ జడ్చర్ల నగర వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు అఖిల్ రెడ్డి , లావణ్య యాదవ్ ,రాజు గౌడ్ ,చిరంజీవి,దాచేపల్లి రఘు,బాదం సంజీవ్ గుప్తా,విఠల సంతోష్ కుమార్,శ్రీనాథ్,దండు దత్త ప్రభు తదితరులు పాల్గొన్నారు

# కర్రీ పప్పులో పాము ఘటనపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీ




జడ్చర్ల ఆగస్టు 13, (నిజం చెపుతాం) పట్టణంలోని శ్రీలక్ష్మి బెంగళూరుబేకరీలో తీసుకున్న కర్రీ పఫ్లో పాము వచ్చిన ఘటనపై ఫిర్యాదు అదుకున్నమహబూబ్నగర్ జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ తన సిబ్బందితో బుధవారం జడ్చర్ల పోలీస్ స్టేషన్లో పాము వచ్చిన పఫ్ ను పరిశీలించి దాన్ని ల్యాబ్ కు తరలించారు. అక్కడినుండి శ్రీలక్ష్మి బెంగళూరు బేకరీని ఇన్స్పెక్టర్ నీలిమ తనిఖీ చేపట్టారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ తనిఖీల్లో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. బేకరీ నిర్వహణకు లైసెన్స్ లేనట్లు గుర్తించారు. అపరిశుభ్రత వాతావరణంలో బన్స్, కేకులు, బిస్కెట్లు పఫ్ లు తయారు చేస్తున్నట్లు గుర్తించారు. దీంతోపాటు ఎక్స్పైరీ డేట్ అయిపోయిన రసాయనాలు పౌడర్లు వాడుతున్నట్లు గుర్తించారు.ఇలాంటి వస్తువులను వాడుతుండటం పట్ల బేకరీ నిర్వాహకులపై ఫుడ్ ఇన్స్పెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లైసెన్స్ లేకపోవడంపై అపరిశుభ్ర వాతావరణంలో తినుబండారాలను తయారు చేయడం కాలం చెల్లిన కెమికల్స్ క్రీమ్లను వాడడం పట్ల షాప్ యజమానికి నోటీసులు జారీ చేశారు. ల్యాబ్ రిపోర్ట్ వచ్చేవరకు బేకరీ మూసివేయాలని ఆదేశిస్తూ బేకరీ చేశారు. ఈ సందర్భంగా ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ మాట్లాడుతూ.. ఈ ఘటనపై లోతుగా విచారణ చేపడతామని పాము వచ్చిన ల్యాబ్ రిపోర్ట్ వచ్చాక బేకరీ యజమానిపై చర్యలు ఉంటాయని లైసెన్స్ లేకపోవడం కాలం చెల్లిన క్రిములు వాడడం పెద్ద నేరమని ఈ ఘటనపై కూడా ప్రస్తుతం నోటీసు జారీ చేశామని ఏడు రోజులలోగా బేకరీ యజమానిపై చట్టపరాంగ చర్యలు ఉంటాయని అన్నారు.బేకరీలు హోటల్లో కూడా కాలం చెల్లిన వస్తువులను షాపులలో ఉంచకూడదని నాణ్యత ప్రమాణాలు పాటించాలని బేకరీ వస్తువులను ఎక్కువగా చిన్న పిల్లలు తింటారని అన్నారు. బేకరీలో తయారు చేసే తినుబండారాలను ఒకటికి రెండు సార్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ తయారుచేయాలని పట్టణంలో ఎక్కడైనా సరే లైసెన్స్ లేకుండా బేకరీలు హోటల్ లో నిర్వహణ చేపడితే చర్యలు చేపడతామని ఫుడ్ ఇన్స్పెక్టర్ నీలిమ హెచ్చరించారు.పట్టణ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతూ పలు బేకరీలలో ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా అపరిశుభ్రత వాతావరణం లోనే తినుబండారాలను తయారు చేస్తూ విక్రయిస్తూ ప్రజల ప్రాణాలతో చెదగటం మారుతున్నారని పెక్టర్ అధికారులు పట్టణంలోని అన్ని బేకరీలు హోటళ్లను తనిఖీ చేయాలని నాణ్యత ప్రమాణాలు పాటించని లైసెన్స్ లేని వాటిపై చర్యలు తీసుకొని పట్టణ ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని లైసెన్సుల విషయంలో స్థానిక మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారి నిలచే ధోరణి కారణంగానే జడ్చర్ల పట్టణంలో రోజు ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలు వెలుగు చూస్తున్నాయని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

# విద్యార్థుల గ్రహణ శక్తి (కాంప్రహెన్షన్)స్కిల్ పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి..

రామగుండం ఆగస్టు 13,(నిజం న్యూస్) జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షవిద్యార్థుల గ్రహణ శక్తి (కాంప్రహెన్షన్)స్కిల్ పెరిగేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం పెద్దపల్లి మండలం నిమ్మపల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్,ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని 4వ తరగతి పిల్లల ఇంగ్లీష్ రీడింగ్ స్కిల్స్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,పాఠశాలలో పిల్లలు బాగా చదువుతున్నారని,కాని చదవింది అర్థం చేసుకోవడంలో కొంత వెనుకబడి ఉన్నారని, పిల్లలకు చదివింది అర్థమయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని,విద్యార్థులకు గ్రహణ శక్తి పెరిగేలా చూడాలని అన్నారుపిల్లలకు చదవడం, రాయడం వంటి ప్రాథమిక విద్యా ప్రమాణాల పెంపు పై దృష్టి సారించాలని అన్నారు.పాఠశాలలో డ్యూయల్ డెస్క్ ఏర్పాటు,వాల్ రైటింగ్, కిచెన్ మరమ్మత్తు ప్రతిపాదనలు తయారు చేసి అందించాలని, అవసరమైన నిధులు మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. అనంతరం నిమ్మపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లను కలెక్టర్ తనిఖీ చేశారు.పైలట్ గ్రామంలో 140 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు కేవలం 45 ఇండ్లు మాత్రమే గ్రౌండ్ కావడానికి గల



కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. లబ్ధిదారులతో చర్చించి ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా ప్రారంభమయ్యేలా చూడాలని కలెక్టర్ ఎంపీడిఓ ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం జరుగుతున్న లబ్ధిదారులతో కలెక్టర్ ఇంటరాక్ట్ అయ్యారు. ఇంటి నిర్మాణానికి సంబంధించి చెల్లింపులు సకాలంలో అందుతున్నాయని లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. పేమెంట్ పడుతున్నాయి.ఈ పర్యటనలో..జిల్లా కలెక్టర్ వెంట పీడీ హౌసింగ్ రాజేశ్వర్,హెడ్ మాస్టర్ సతీష్,పెద్దపల్లి ఎంపీడిఓ వెంకటేశం,పంచాయతీ రాజ్ ఏఈ నరేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే





రామగుండం ఆగస్టు 13, (నిజం న్యూస్) టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ.15.00 లక్షల అంచనా వ్యయంతో ఇందిరా నగర్ చౌరస్తా నుండి,గౌతమి నగర్ చౌరస్తా వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్(ఎఫ్ ఎ సి) జె.అరుణ శ్రీ తో కలిసి, రామగుండం శాసన సభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్ మంగళవారం సాయంత్రం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో..తాజా మాజీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి,ముస్తాఫా నగర పాలక సంస్థ సూపరింటెండింగ్ ఇంజనీర్ శివానంద్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజా జమీల్ అహ్మద్, ఎ ఇ లు మీర్,చంద్ర మౌళి,పలువురు నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

# సుభాష్ చంద్ర బోస్ విగ్రహ శుద్ధి -హర్ ఘర్ తిరంగా పిలుపునిచ్చిన బీజేపీ నాయకులు పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్

నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగష్టు 13(నిజం న్యూస్ ) బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు వార్ మెమోరియల్ పరిశుభ్రత డ్రైవ్‌లో భాగంగా నర్సంపేట పట్టణంలోని సుభాష్ చంద్ర బోస్ విగ్రహాన్ని శుద్ధి చేసిన పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ , నర్సంపేట మండల అధ్యక్షులు తనుగుల అంబేద్కర్ గారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, స్వతంత్ర సమరయోధులు దేశం కోసం తమ ప్రాణాన్ని అర్పించిన గొప్ప మహనీయుల్లో ఒకరైన సుభాష్ చంద్ర బోస్ గారి విగ్రహాన్ని శుద్ధి చేసే అవకాశం రావడం గర్వకారణమని అన్నారు. మోడీ గారు పిలుపునిచ్చిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరేయాలని పిలుపునిచ్చారు. దేశం పట్ల అంకిత భావంతో ఉండేలా ప్రతి భారతీయుడికి చట్టపరంగా తమ ఇంటి పై జాతీయ జెండా ఆవిష్కరించే అవకాశం కల్పించిన ఘనత గౌరవనీయ ప్రధాని నరేంద్ర మోదీ గారిదని పేర్కొన్నారుదేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తుల పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని, దేశ స్వాతంత్ర్యం కోసం చిన్న వయసులోనే ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్‌దేవ్‌లను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచందర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ పొదిల్లా రాంచందర్, జూలూరి మనీష్ గౌడ్, సుంకరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సూత్రపు సరిత, ఉపాధ్యక్షులు కాసుల నాగేంద్ర బాబు, రూరల్ ఉపాధ్యక్షులు భూసాని సుదర్శన్, సీనియర్ నాయకులు గాదగోని అనిల్, పొనుగోటి రవీంద్ర చారి, ముత్యాల శ్రీనివాస్, వినోద్, యువమోర్చ జిల్లా కార్యదర్శి చిలువేరు అన్వేష్, పట్టణ యువమోర్చ అధ్యక్షులు తప్పెట్ల సతీష్, గోలి యుగంధర్, వెంకటేశ్వర్లు, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# రంగనాయక స్వామి దేవాలయంలో పూజలో పాల్గొన్న బిజెపి నాయకులు

జడ్చర్ల ఆగస్టు 13 (నిజం చెపుతాం) శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మహబూబ్‌నగర్ జిల్లా, మండల పరిధిలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రమైన పెద్దగుట్ట రంగనాయక స్వామి దేవాలయంలో ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించబడుతున్నాయి. స్వామివారి వార్షిక జాతర కార్యక్రమాల్లో భాగంగా ప్రత్యేక పూజలు, హారతులు, అన్నదాన కార్యక్రమాలు ఆలయ ప్రాంగణంలో కొనసాగుతున్నాయి.ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కోశాధికారి భాండారి శాంతికుమార్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఆయనతోపాటు పార్టీ ముఖ్య నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జక్క రఘునందన్, నడిమంటి శ్రీనివాస్, జిట్టా వెంకటేష్ లు కూడా స్వామి దర్శనానికి హాజరయ్యారుఅదే విధంగా స్థానిక బీజేపీ నేతలుగా సామల నాగరాజు, కందుర్ రమేష్, పిల్లి సూర్యనారాయణ, శ్రీనివాస్ గౌడ్, తిరుపతి, కరాటే రవి, జగదీశ్, రవి ముదిరాజ్, ప్రశాంత్ రెడ్డి, డోజర్ శివ, సుధీర్ రెడ్డి, బిజ్జులా అవినాష్ తదితరులు ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ %–% "పెద్దగుట్ట రంగనాయక స్వామి దర్శనం ఒక అపూర్వ అవకాశం. శ్రావణ మాసంలో ఇలాంటి ఆధ్యాత్మిక అనుభవం ప్రజల ఆత్మశాంతికి, సమాజ శ్రేయస్సుకు దోహదపడుతుంది" అని పేర్కొన్నారు.దేవస్థాన కమిటీ ద్వారా







భక్తులకోసం ఏర్పాటు చేసిన ఏర్పాట్లకు నాయకులు ప్రశంసలు తెలిపారు. ఉత్సవాలు పచ్చగా కొనసాగుతున్నాయని, భక్తుల రద్దీ నేపథ్యంలో అన్ని ఏర్పాట్లూ సజావుగా సాగుతున్నాయని నిర్వాహకులు తెలిపారు.

# పేరుకుపోయిన పారిశుద్ధ్యం

**- దుర్గంధం వెదజల్లుతున్న పట్టించుకోని గ్రామపంచాయతీ**

ములుగు జిల్లా ప్రతినిధి ఆగస్టు 13(నిజం చెపుతాం)ఏటూరు నాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో ప్రధాన రహదారులలో పారిశుద్ధ్యం పేరుకుపోయి దుర్గంధం వెదజల్లుతుండడంతో రహదారి గుండా ప్రయాణిస్తున్న బాటసారులు. వాహనదారులు దుర్గంధం దుర్వాసనకు ముక్కు మూసుకొని ప్రయాణిస్తూ గ్రామ పంచాయతీ కార్యదర్శి అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు స్వయంగా జిల్లా కలెక్టర్ మండల అధికారులు హెచ్చరించిన వీరు పద్ధతి ఏమాత్రం మారడం లేదు. ఏం చేసినా తమను ఎవరు అడిగే వారు లేరని. మండల స్థాయి అధికారుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని బహిర్గతంగా ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. సైడు కాలువలలో మురుగు నీరు నిల్వ ఉండి విపరీతంగా దోమలు వ్యాప్తి చెందుతూ. గ్రామ ప్రజలు విష జ్వరాల బారిన పడుతున్న. ముందస్తుగా దోమల మందు పిచికారి చేయాల్సిన అవసరం ఉన్నప్పటికీ. గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజల నుండి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. గ్రామ సిబ్బంది మొక్కుబడిగా రోడ్లను ఊడుస్తూ పారిశుద్ధ్యం పనులు చూసి చూడనట్టు గాలికి వదిలేస్తూ. ప్రైవేట్ వ్యాపారుల సముదాయాల ముందు శుభ్రం చేస్తూ వారి వద్ద నుండి ప్రతినెల డబ్బులు తీసుకుంటున్నారని పలువురు వ్యాపారస్తులు బహిర్గతంగానే వాపోతున్నారు. గ్రామపంచాయతీ పరిపాలన వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని. పట్టించుకునే వారే కరువయ్యారని. కొంతమంది స్థానిక అధికార పార్టీ నాయకుల అండదండతోటే గ్రామపంచాయతీ కార్యదర్శి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గతంలో మంత్రి సీతక్క పర్యటన నేపథ్యంలో ఏటూరు నాగారం గ్రామపంచాయతీ ప్రధాన రహదారులు అధ్వానంగా దుమ్ము ధూళితో ఉండడంతో. స్వయంగా మంత్రి సీతక్క ఐటీడీఏ పీవో గెస్ట్ హౌస్ కు పిలిపించుకొని హెచ్చరించిన గ్రామ పంచాయతీ





కార్యదర్శి తీరు మారడం లేదని. చట్ట విరుద్ధంగా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇస్తూ సంపాదన ధ్యేయంగా పనిచేస్తున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. పత్రికల్లో ఎవరేమి రాసుకున్న తమకు ఏం కాదని జిల్లా మండల స్థాయి అధికారుల అండదండలు. స్థానిక నాయకుల అండదండలు పుష్కలంగా తమకు ఉన్నంతసేపు తమను ఎవరు ఏమి చేయలేరని ధీమా వ్యక్తం చేస్తున్నారని పలువురు గ్రామ ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి అవినీతి అక్రమాలకు పాల్పడుతూ. గ్రామ పంచాయతీ అభివృద్ధిని పట్టించుకోకుండా. కనీసం సీజన్ వ్యాధులపై ప్రత్యేక ప్రణాళిక దృష్టి సారించకుండా విధి నిర్వహణలో అలసత్వం వహిస్తు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న గ్రామపంచాయతీ అధికారుల పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టి విధుల నుండి తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# చెర్లపాలెం గ్రామానికి మరో శుభవార్త

**- గత కొద్ది రోజుల క్రితం కాలనీవాసుల కోరిక మేరకు ఎల్లమ్మ గుడికి విరాళం**

**- ప్రస్తుతం చర్లపాలెంలో ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణం**

**- అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**



తొర్రూరు ఆగస్టు13(నిజం చెప్పుతాం)తొర్రూరు మండలం చర్లపాలెం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. గత కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని కొత్తగా నిర్మించేందుకు అవసరమైన మొత్తాన్ని ట్రస్ట్ భరిస్తుందని తోరూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన, ముత్యాలమ్మ గుడి నిర్మాణం త్వరలో ప్రారంబించి గ్రామస్తుల ఆశయాన్ని నెరవేర్చడమే మా లక్ష్యం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ...ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు, గ్రామ ప్రజల ఏకతతో ఈ పనులు వేగంగా పూర్తి చేసి వచ్చే ఏడాది బోనాల పండుగకు ముందే గుడి నిర్మాణం పూర్తి చేసి, కొత్త గుడికి భక్తులు దర్శనానికి సిద్ధం కావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు.ఈ వార్త తెలిసిన వెంటనే పెద్దలు, మహిళలు, యువతీ,యువకులు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బోనాల సందర్భంగా తల్లిని దర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ...మా బాల్యం నుండి ఉన్న కల ఇప్పుడు నెరవేరబోతోంది. మా తరాలవారు కొత్త గుడిలో తల్లిని దర్శించుకునే రోజు దగ్గరలోనే ఉంది అని తెలిపారు.ముత్యాలమ్మ గుడి కేవలం ఆరాధన స్థలం మాత్రమే కాదు, గ్రామ ఏకతకు ప్రతీక,పునర్నిర్మాణం పూర్తయిన రోజు చెర్లపాలెం చరిత్రలో బంగారు అక్షరాల్లో నిలిచిపోనుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు - ప్రభుత్వానికి డిమాండ్

కొత్తగూడ, ఆగస్టు 13(నిజం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో గత నెల రోజులుగా రైతులు యూరియా కోసం నానా ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం 5 గంటలకే ఆధార్ కార్డుల జిరాక్స్‌లతో లైన్‌లో నిలబడుతున్న రైతులు వర్షం, గాలికి తడుస్తూ, ఎగిరిపోతూ, చిరిగిపోతున్న పత్రాలను మళ్లీ మళ్లీ తీసుకురావాల్సి వస్తోంది.రెండు బస్తాల యూరియా కోసం రైతులు రెండు, మూడు రోజులు వరుసగా పనులు మానుకుని ఎండనక, వాననక లైన్‌లో నిలబడుతున్నారు. ముసలి రైతులు మరింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 15 నుండి 20 కిలోమీటర్ల దూరం నుంచి పోగుల్లపల్లి సొసైటీలకు రావాల్సి వస్తున్న రైతులు, యూరియా పంపిణీని గ్రామాల వారీగా జీపీలకు లారీ లోడ్ల ద్వారా పంపించి,



సేల్స్‌మెన్‌ల చేత పంచితే ఇబ్బందులు తప్పుతాయని డిమాండ్ చేస్తున్నారు.

# ప్రతి గుండెనుతట్టిన ప్రధాని మోదీ సందేశమే హర్ ఘర్ తిరంగా

**- తొర్రూరు అర్బన్ మండల బిజెపి తిరంగా భారీ బైక్ ర్యాలీ**

తొర్రూరు ఆగస్టు 13(నిజం చెప్పుతాం)భారతప్రధాని నరేంద్ర మోదీ సందేశాన్ని ప్రతి ఇంటికి తీసుకపోయే లక్ష్యం తోనే హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బిజెపి ఆధ్వర్యంలో భారీ మోటార్ సైకి ల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ బైక్ ర్యాలీ అనంతరం జరిగిన సమావేశానికి బిజెపి అర్బన్ మండలం అధ్యక్షుడు పైండ్ల రాజేష్ అధ్యకత వహించగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్ సంయుక్తంగా మాట్లాడుతూ దేశ భద్రత కోసం నిరంతరం పరితపించే ప్రధాని మోదీ పిలుపుమేరకు దేశవ్యాప్తంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆపరేషన్ సిందూర్ లో భారత్ సాధించిన



చారిత్రాత్మకమైన విజయం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. తిరంగా ర్యాలీ లో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు గట్టు రాంబాబు గడ్డల శేఖర్ నడిగడ్డ సందీప్ రాయపురం రాజ్ కుమార్ జలగం రవి నరుకుటి సంతోష్ నర కుట్టి చలపతి రాజ్ తాటి జగదీష్ ధరావత్ తేజస్ సిహెచ్ విజయ్ కుమార్ నూకల నవీన్ శీలం శ్రీనాథ్ తూర్పాటి సతీష్ శివ గణేష్ కరుణాకర్ చార్ల సాకేత్ తూర్పాటి గోపాల్ చార్ల అనీష్ తూర్పాటి ఆశిష్ తూర్పాటి వెంకన్న కిన్నెర సమ్మయ్య హస్తం సంపత్ నర్కుటి సాయి కిరణ్ కిన్నెర రాజు తదితరులు పాల్గొన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) ఉమ్మడి వరంగల్ జిల్లాల కమిటీ సభ్యుల సమీక్ష సమావేశం

**- ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్**



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జీ ఆగష్టు, 13(నిజం న్యూస్)నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) నర్సంపేట పట్టణంలోని కార్యాలయ ఆవరణలో జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 16న నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ జి ఓ) హన్మకొండ జిల్లా చైర్మన్ పద్మ మహిపాల్ అధ్యక్షతన హనుమకొండ లోని కాకతీయ యూనివర్సిటీ (కేయూ) క్రాస్ రోడ్డు వద్ద ఎల్‌బిసి భవనం వెనక ఉన్న ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా కార్యాలయంలో సమావేశం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశమునకు ముఖ్య అతిథులుగా నేషనల్ చైర్మన్ అయిలేని శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు బాబు యాదవ్, తెలంగాణ స్టేట్ చైర్మన్ నక్క గంగారాం, తెలంగాణ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ చందా మల్లయ్య, స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సందీప్ రావు, స్టేట్ జనరల్ సెక్రటరీ నాగరాజ్ చౌహాన్, ముఖ్య సలహాదారులు దుర్గణాల రాజేశ్వరరావు, స్టేట్ కన్వీనర్ విశ్వనాథుల రమేష్, స్టేట్ మహిళా వైస్ ప్రెసిడెంట్ సౌమ్యశ్రీ, నార్త్ జోన్ ప్రెసిడెంట్ ప్రశాంత్ రావు లు హాజరవుతున్నారు. కావున ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన వరంగల్, హన్మకొండ, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, జనగామ జిల్లాల చైర్మన్ లతో పాటు కమిటీ సభ్యులు సకాలంలో హాజరు కావాలని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భేతి భాస్కర్, జిల్లా జనరల్ సెక్రటరీ చెన్నూరి రవి, జిల్లా కౌన్సిల్ మెంబర్స్ మద్దెల శ్యామ్ కుమార్, గుండు బాబ్జీ, కర్రి శివాజీ తదితరులు పాల్గొన్నారు.

# మరిపెడ ఎస్సీ హాస్టల్ బాలుర విద్యార్థుల దుర్భర పరిస్థితి..

- కన్నీటి పర్యంతం ఆ వసతి గృహం విద్యార్థుల కష్టాలు..
- వార్డెన్ పర్యవేక్షణ లోపం
- అసాంఘిక కార్యాకలాపాలకు అడ్డగా మారిన వైనం
- హాస్టల్ భవనం పడక గదుల్లో గుట్కా, పాన్ పరాగ్ ఉమ్మిన మరకలు
- ఇదేమిటని ప్రశ్నిస్తే మీకేమి సంబంధం అంటూ వార్డెన్ దురుసు సమాధానం..
- మెనూ పాటించని వైనం ఉదయం ఇచ్చే పాలు.. జావా కట్..
- వారానికి ఒక్కసారి మాత్రమే అల్పాహారం..



డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ ఆగస్టు 13 నిజం న్యూస్ మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని కార్గిల్ సెంటర్లో గల సాంఘిక సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల కష్టాలు అంతా ఇంతా కాదు సంవత్సరం కాలం నుండి విద్యార్థులకు అల్పాహారమే పెట్టట్లేదని ప్రతిరోజు ఉదయం అన్నం మాత్రమే పెడుతున్నారని ఆదివారం రోజు మాత్రమే ఇడ్లీ టిఫిన్ గా పెడుతున్నారని విద్యార్థులు వాపోయారు బయట నుంచి వచ్చిన వ్యక్తులు హాస్టల్ రూములలో గుట్కాలు సిగరెట్లు తాగుతూ రాత్రి వేళల్లో మద్యం కూడా తెచ్చుకొని తాగుతూ హాస్టల్ లో విద్యార్థులను భయభ్రాంతుల గురిచేసి కొడుతున్న సందర్భాలు కూడా ఉన్నాయని. సెలవులపై ఇంటికి వెళ్ళినప్పుడు రూముకు తాళం వేసి వెళ్ళిపోతే బయట వ్యక్తులు తాళాలు పగలగొట్టి పుస్తకాలు బట్టలు తీసుకెళ్తున్నారని విద్యార్థులు వాపోయారు హాస్టల్లో తాగడానికి నీరు లేక విద్యార్థులు ప్రతిరోజు బాటిళ్ల తీసుకుని పెట్రోల్ బంకుల వైపు మరియు స్థానిక హోటల్లో నీరు నింపుకొని తాగుతున్నట్లు తెలిపారు రాత్రిళ్ళు రూం లలో లైట్లు లేక చీకట్లోనే పడుకుంటున్నాము అని చదువుకోడానికి వీలుగా లేవని విద్యార్థులు తెలిపారు మరుగుదొడ్లు సరిగా లేవని 2025 26 విద్య సంవత్సరం ప్రారంభోత్సవం ముందు నుండి మరుగుదొడ్ల శిథిలావస్థలో ఉన్నాయని విద్యార్థులు చెప్పున్నారు బహిర్భూమికి వెళ్ళాలంటే సుమారు కిలోమీటరు దూరంలో ఉన్న కొండ సముద్రం చెరువు దగ్గరికి వెళ్తున్నామని అక్కడికి వెళ్ళిన ప్రతిసారి పాములు కనిపిస్తున్నాయని విద్యార్థులు తెలిపారు వార్డెన్ రెండు మూడు రోజులకు ఒకసారి వస్తున్నారని విద్యార్థులు తెలిపారు ఇదే విషయంపై వార్డెన్ ని వివరణ కోరగా ఈ మీడియాపై దురుసుగా మాట్లాడుతూ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి ఏం రాసుకుంటారో రాసుకోండి ఇది నా హాస్టల్ నా ఇష్టం ఉంటుంది అనే దురుసుగా సమాధానం చెప్పడం జరిగింది

# భూపాలపల్లి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయాలు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేసిన ఎంపీ కడియం కావ్య

**- కేంద్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శిసంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ ఎంపీ కడియం కావ్య.**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) ఆగస్టు 13: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో కేంద్రీయ విద్యాలయంతో పాటు జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటు చేయాలని బుధవారం ఢిల్లీలో కేంద్ర పాఠశాల విద్య శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ ని కలిసి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కోరారు. భూపాలపల్లి జిల్లాలో సింగరేణి ఉద్యోగులు, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ ఉద్యోగులు, బిట్ ఉద్యోగులు ఎక్కువగా ఉంటారని, వారి పిల్లలకు నాణ్యమైన విద్య అవసరమని ఎంపీ కడియం కావ్య అన్నారు. కేంద్రీయ విద్యాలయం వస్తే స్థానిక పిల్లలకు మంచి విద్య అందుతుందని తెలిపారు. ఉద్యోగుల బదిలీల కారణంగా చదువులో అంతరాయం లేకుండా ఉంటుందని ఎంపీ పేర్కొన్నారు. అలాగే జయశంకర్ భూపాలపల్లిలో నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. భూపాలపల్లి జిల్లా గ్రామీణ, ఆర్థికంగా వెనుకబడి ఉందని, జిల్లాలో ఇప్పటివరకు నవోదయ పాఠశాల లేకపోవడంతో ప్రతిభావంతులైన పిల్లలు మంచి రెసిడెన్షియల్ విద్యకు దూరమవుతున్నారని ఎంపీ కడియం కావ్య విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కి వివరించారు. జిల్లాలో నవోదయ పాఠశాల వస్తే గ్రామీణ పిల్లలకు మంచి అవకాశాలు లభిస్తాయని, జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం కోసం అవసరమైన స్థలం సదుపాయాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదం తెలపాలని ఎంపీ విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య గారి విజ్ఞప్తి పట్ల సానుకూలంగా స్పందించిన విద్యాశాఖ కార్యదర్శి సంజయ్ కుమార్ కేంద్రీయ విద్యాలయం, జవహర్ నవోదయ విద్యాలయం ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు.

# రైతాంగాన్ని పట్టించుకోని ప్రభుత్వం

**- వైసిపి నాయకుడు పేర్ని కిట్టు**



మచిలీపట్నం,ఆగస్టు 13, నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో. రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మచిలీపట్నం నియోజక వర్గం వైసీపీ ఇంచార్జ్ పేర్ని కిట్టు డిమాండ్ చేశారు.వర్షాల కారణంగా పంట పొలాలు మునిగిపోయిన తరుణంలో వారిని పరామర్శించడానికి పేర్ని కిట్టు పలు గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా నష్టపోయిన రైతులను ఓదార్చారు.ఎంతెంత పంట నష్టం వచ్చిందో రైతులను అడిగి తెలుసుకున్నారు.పొలాలకు వాడే యూరియా సైతం ఇంత వరకు అందలేదని ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫల మయ్యిందని విమర్శించారు.ఒక ప్రక్క వర్షాలు కురుస్తుంటే ముందు జాగ్రత్తగా రైతులకు సమాచారం ఇవ్వక పోవటం,వాటిని ఆదుకోవటానికి చర్యలు చేపట్టలేదని ఆరోపించారు.గతంలో వైసిపి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుందని గుర్తుచేశారు.రైతులకు న్యాయం జరిగేవిధంగా వైసిపి పార్టీ పోరాటం చేస్తుందని హామీ ఇచ్చారు.

# ప్రతి ఇంటిపై జాతీయ జెండా

కాకినాడ, ఆగస్టు 13 (నిజం ప్రతినిధి): భారత ప్రభుత్వ ఆదేశాల మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పోస్టల్ శాఖ విశ్రాంతి ఉద్యోగి తురగా సూర్యారావు పేర్కొన్నారు. రమణయ్యపేట అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ జరిగింది .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరోజు నుండి 15 వరకు ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేయాలని అన్నారు. దేశ స్వాతంత్రం కోసం ఎందరో త్యాగమూర్తులు ప్రాణత్యాగం చేశారని వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని సూర్యారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అద్దాల సత్యనారాయణ, అడబాల రత్నప్రసాద్, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, , ఎస్. నగేష్, ప్రసాద్ నాయుడు, బుద్దరాజు సత్యనారాయణ రాజు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# పార్క్ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు పెంచి, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలి





కాకినాడ, ఆగస్టు,13 (నిజం ప్రతినిధి): ప్రజలు ఆరోగ్యంగా,ఆహ్లాదకరంగా ఉండే ప్రదేశం పార్క్. తెల్లవారుజాము నుండే ఆరోగ్యాన్ని కాపాడుకొనుటకు వాకింగ్,జాగింగ్,యోగాలు చేసే ప్రదేశం పార్క్ అలాంటి పార్కుల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న పార్క్ స్వీపర్ల కూలీలకు వేతనాల పెంచాలని, వారికి పిఎఫ్,ఈఎస్ఐ వర్తింపచేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ డిమాండ్ చేశారు... బుధవారం ఉదయం గాంధీనగర్ పార్క్, కుళాయి చెరువు పార్క్ లో పనిచేస్తున్న పార్కు కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్న తోకల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కాకినాడ స్మార్ట్ సిటీ లో ఉన్న పార్కులలో కుళాయి చెరువు పార్క్, గాంధీనగర్ పార్కులో సుమారుగా 10 సంవత్సరాలుగా పనిచేస్తున్న పార్క్ స్వీపర్లకు, మొక్కలను ట్రిమ్మింగ్ చేయు వారికి 9 వేల రూపాయలు మాత్రమే జీతాలు మంజూరు చేస్తున్నారని,చాలీచాలని జీతాలతో, అర్థాకలితో అలమటిస్తున్నారని, ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతూ అప్పుల ఊబిలో కోరుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న నిత్యావసర అధిక ధరలకు అనుగుణంగా కనీస వేతనాలు ప్రభుత్వం పెంచిన క్యాటగిరీలో భాగంగా 15 వేల రూపాయలు జీతం పెంచాలని ఆయన అన్నారు. అనారోగ్యాలు బారిన పడితే ఆదుకునే నాథుడు కరువేయడని,కార్పొరేట్ హాస్పిటల్లో వైద్యం వైద్యం చేయించుకోవాలంటే వందల్లో కాకుండా వేలల్లో ఖర్చవుతుంది అని, ఖరీదైన వైద్యం చేయించుకోలేని దీన పరిస్థితిలో పార్క్ స్వీపర్లు ఉన్నారని, పార్క్ కాంట్రాక్టర్ సుమారు అయిదు నెలలుగా పీఎఫ్, పీఎస్ఐ చెల్లించడంలో అలసత్వం వహిస్తు కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీని కారణంగా వైద్య నిమిత్తం ఈఎస్ఐ హాస్పిటల్ కి వెళ్ళిన కార్మికులకు వైద్యం అందక నిస్సహాయ స్థితిలో వెనక తిరిగి వస్తున్నారని,ఈఎస్ఐ చెల్లించలేని కారణంగా వైద్యులు వైద్యం చేయుటకు నిరాకరిస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ గారు స్పందించి పార్క్ స్వీపర్లకు పిఎఫ్,ఈఎస్ఐ కాంట్రాక్టర్ ద్వారా చెల్లించేందుకు చొరవ చూపాలని ఆయన అన్నారు. పని ప్రదేశాల్లో ప్రమాదాలు జరిగిన, అనారోగ్య బారిన పడిన కాంట్రాక్టర్ కార్మికుల ఆదుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు పద్మ, దుర్గా,వెంకటలక్ష్మి, కనక, లక్ష్మీ ,అప్పయ్యమ్మ ,కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ముగిసిన ఇండియన్ ఆయిల్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్-2025 హాకీ టోర్నీ






కాకినాడ, ఆగస్టు 13 (నిజం ప్రతినిధి):కాకినాడ జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మైదానం వేదికగా ఆస్ట్రో టర్ఫ్ హాకీ ఫీల్డ్ లో ఈ నెల 1వ తేదీ నుంచి దాదాపుగా రెండు వారాలుగా జరుగుతున్న ఇండియన్ ఆయిల్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్–2025 క్రీడా పండుగ మంగళవారం ముగిసింది. దేశవ్యాప్తంగా 30 జట్లు పాల్గొన్న ఈ హాకీ టోర్నీ ఆది నుంచి హోరా హోరీగా సాగింది. మంగళవారం సాయంత్రం జరిగిన ఫైనల్ మ్యాచ్ లో జార ఖండ్ వెర్సెస్ హర్యానా జట్లు తలపడ్డాయి. ఈ ఫైనల్ మ్యాచుకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ బిందు మాధవ్, జోనల్ ఆర్మీ రిక్రూట్మెంట్ అధికారి బ్రిగేడియర్ రాకేష్ శర్మ అవస్తి, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మనీషా, పిఠాపురం జనసేన ఇన్చార్జి మర్రెడ్డి శ్రీనివాస్, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సీజీఎం జుబ్బిన్ గార్గ్, కేఎస్ఎల్ సీఈవో మురళీధర్, కోరమండల్ కాకినాడ యూనిట్ హెడ్ కె.జగన్నాథం, ఏఎం గ్రీన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏఎస్.నాయుడు, అరబిందో జీఎం సీఎస్ఆర్ డి.సుధాకర్ హాకీ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఎం.నిరంజన్ రెడ్డి, అధ్యక్షులు బి.చాణిక్యరాజు తదితరులు హాజరై మ్యాచును వీక్షించారు. ఈ ఫైనల్ మ్యాచ్‌లో జార ఖండ్ 2–1తేడాతో హర్యానాపై విజయం సాధించింది. అనంతరం జరిగిన విజేతలకు బహుమతుల ప్రధానోత్స కార్యక్రమం జరిగింది. ఇండియన్ ఆయిల్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్–2025 టోర్నమెంట్ లో భాగంగా విజేతగా నిలిచిన జార ఖండ్, రెండవ స్థానంలో నిలిచిన హర్యానా, మూడో స్థానంలో నిలిచిన ఉత్తర ప్రదేశ్ జట్లకు మెడల్స్, ట్రోఫీలను ముఖ్య అతిథులు చేతుల మీదుగా ప్రధానం చేశారు. హాకీ టోర్నీ ముగింపు వేడుకల పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ 15వ హాకీ ఇండియా జూనియర్ మహిళల జాతీయ ఛాంపియన్ షిప్–2025 టోర్నీ కాకినాడలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. గత రెండు వారాలుగా ప్రతిరోజు జరిగిన హాకీ మ్యాచులు సక్రమంగా జరగడానికి సహకరించిన స్పాన్సర్స్ అందరికీ, ప్రాముఖ్యంగా క్రీడాకారులకు భోజనం, వసతి, భద్రత, రవాణా వంటి ఏర్పాట్లను పర్యవేక్షించిన అధికారులకు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ఉత్సాహంగా టోర్నమెంట్లో పాల్గొన్ని క్రీడా స్ఫూర్తితో ఉత్తమ నైపుణ్యాలను ప్రదర్శించారన్నారు. విజేతలుగా నిలిచిన ఝార ఖండ్ జట్టుకు ఆమె ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ జి.బిందు మాధవ్ మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటములు సాధారణమని, పోరాట స్ఫూర్తితో పాల్గొనడమే ముఖ్యమని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ హాకీ టోర్నమెంట్ లో చాలా మంది మెరికల్లాంటి క్రీడాకారులు పాల్గొన్నారు. వీరంతా తమ నైపుణ్యాలను నిరంతర ప్రాక్టీస్ ద్వారా మరింత మెరుగు పరచుకుని అంతర్జాతీయ క్రీడల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించాలని కోరారు.

# కాన్వే పేరుతో అశ్విన్‌కు టోకరా..

టీమిండియా సీనియర్ స్పిన్నర్, క్రికెట్ మేధావిగా పేరున్న రవిచంద్రన్ అశ్విన్‌కే ఓ సైబర్ నేరగాడు టోకరా వేయాలని చూశాడు. చెన్నై సూపర్ కింగ్స్ సహచర ఆటగాడు డెవాన్ కాన్వే పేరుతో వాట్సాప్‌లో సంప్రదించి, అతడిని బురిడీ కొట్టించే ప్రయత్నం చేశాడు. ఐపీఎల్ 2025 సీజన్ మునిగిన తర్వాత జరిగిన ఈ ఆసక్తికర ఘటనను అశ్విన్ స్వయంగా తన యూట్యూబ్ ఛానల్ ద్వారా వెల్లడించాడు.ఐపీఎల్ ముగిశాక ఓ గుర్తుతెలియని వ్యక్తి డెవాన్ కాన్వే పేరుతో అశ్విన్‌కు మెసేజ్ పంపాడు. నిజంగా కాన్వేనే అని నమ్మిన అశ్విన్ అతడితో చాటింగ్ కొనసాగించాడు. అయితే, కాసేపటికే ఆ వ్యక్తి విరాట్ కోహ్లీ ఫోన్ నెంబర్ అడిగాడు. దాంతో అశ్విన్... కోహ్లీ నెంబర్ పంపించాడు. రోహిత్ శర్మ, ఎంఎస్ ధోనీ వంటి స్టార్ క్రికెటర్ల ఫోన్ నెంబర్లు అడగడంతో అశ్విన్‌కు అనుమానం మొదలైంది.

# ఒకరి అవయవదానం తో ఎనిమిది మందికి ప్రాణదానం -డా.అడ్డాల



కాకినాడ, ఆగస్టు 13 (నిజం ప్రతినిధి):స్థానిక రమణయ్యపేట వద్ద ఉన్న అడబాల ట్రస్ట్ వద్ద కాకినాడ ఐడిఎ మరియు లయన్స్ క్లబ్ కాకినాడ రూరల్,లయన్స్ క్లబ్ కాకినాడ స్టార్స్ ఆధ్వర్యాన జాతీయ అవయవదాన దినోత్సవం సంధర్భంగా ప్రజలకు అవగాహన కల్పించి,పలువురిచే అవయవదాన పత్రాలపై అంగీకార సంతకాలు చేసారు.కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా.అడ్డాల మాట్లాడుతూ, జాతీయ అవయవదాన అవగాహన దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఆగస్టు 13వ తేదీన నిర్వహిస్తారని,అవయవ దానం అనేది మరణించిన లేదా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి శరీర అవయవాలు వేరొకరికి అమర్చడానికి ఇవ్వడం అని,అవయవ దానం 2 రకాలుగా ఉంటుందని,అవిసజీవ దానం,బతికున్నవారు ఆరోగ్యంగా ఉ ండి అవయవాన్ని లేదా భాగాన్ని దానం చేయడం. రక్తదానం, ఒక మూత్రపిండం, కాలేయం లో భాగం దానం చేయడం , ఈ ప్రక్రియ లో దాత తరువాత కూడా ఆరోగ్యంగా కొనసాగ వచ్చని అన్నారు. రెండవదిజీవన్మృతి (కెడావర్) దానం, దీనిలో వ్యక్తి మరణానంతరం అవయవాలు దానం చేయడం. అయితే వ్యక్తి మరణించిన కారణం అనుసరించి అవయవాలు ఉపయోగించడం ఉంటుందని,. దీనికి సిద్ద పడినవారు తమ పేరు నమోదు చేసుకోవలసి వస్తుందని, మనిషి తన శరీరంలోంచి కణజాలాన్ని దానం చేయవచ్చు,కళ్ళు, గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరితిత్తులు, క్లోమం, పెద్ద పేగు, చిన్నపేగులు, ఎముకలు, మూలుగను దానం చేయవచ్చని,ఒక వ్యక్తి చనిపోయిన తర్వాత సగటున ఎనిమిది మందికి జీవితం ఇవ్వొచ్చని, జీవన్మృతుల (బ్రెయిన్ డెడ్) వ్యక్తుల నుంచి గుండె, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు, కాలేయం, క్లోమం, ప్రేగులు వంటి కీలక అవయవాలు సేకరించవచ్చని అన్నారు. ఆరోగ్యవంతులైన అన్ని వయసులవారు అవయవదానానికి అర్హులే అని అన్నారు.ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమం లో కాకినాడ ఐడిఎ సభ్యులు బీలయన్స్ క్లబ్ సభ్యులుబీ అడబాల రత్న ప్రసాద్ ,నిమ్మకాయల వెంకటేశ్వర రావు,నరేష్,ప్రసాద్ నాయుడు ,ప్రజలు పాల్గొన్నారు.


# వెహికిల్ ఇన్సూరెన్స్ పై అవగాహన సదస్సు

**- డి.గోపాల్ నారాయణ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్**




ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 13 (నిజం చెపుతాం)మహబూబ్ నగర్ హిమాలయ ఫంక్షన్లో తేదీ 12, 08, 2025 ఉదయం 11 గంటలకు వెహికిల్ ఇన్సూరెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు వెహికల్ పాలసీ చేసేటప్పుడు నిబంధలనుచూసుకోవాలి క్లెయిమ్స్ ఎలా తీసుకోవాలి అంటే ముందే బీమా తీసుకోవాలి ప్రతి ఏజెంటు జనరల్ ఇన్సూరెన్స్ లో ప్రైవేట్ కంపెనీలో సర్వీస్ క క్లెయిమ్స్ మరియు డిస్కౌంట్ ఇస్తూ పాలసీ బజార్ ద్వారా మంచి కమీషన్ ఇస్తూ ఏజెంట్లకు ఉపాధి కల్పిస్తున్నట్లు. ఆర్ ఎస్ ఎం శ్రీ వెంకటసాయి నాథ్ మరియు సౌత్ జోన్ మేనేజర్ శ్రీ రితీష్ మరియు జిల్లా ఎస్ ఎం శ్రీ నితీష్ రెడ్డి వారితో పాటు డిస్టిక్ మార్కెటింగ్ అడ్వాయిజర్స్ అధికారులు పాల్గొని ఈ కార్యక్రమంలో మోటర్ ఇన్సూరెన్స్ పై నష్టం జరిగినప్పుడు ఇన్సూరెన్స్ కంపెనీలుక్లెయిమ్స్ ఇవ్వకుంటే డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ ను సంప్రదిస్తే మీకు లాభం జరుగుతుందని డిస్టిక్ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్ డి గోపాల్ నారాయణ గారు వివరించడం జరిగింది పాలసీ చేసేటప్పుడు కూడా ప్రతి కస్టమర్కు తన బాధ్యతగా చూసుకోవాలి కంపెనీలు ఈరోజు క్లేమ్ వచ్చిందంటేఎలా ఎగొట్టాలని లైసెన్సు రెన్యువల్ ఫిట్నెస్ పోలీస్ కేసులు అవన్నీ జాగ్రత్తగా ఏజెంట్లు ఓనర్ చూస్తుకోవాలి ఏజెంట్లు చక్కగా హక్కుల్లో బాధ్యతలు తెలుసుకొనిఓనర్స్ తో ప్రీమియం తీసుకోవాలి మోటర్ ఇన్సూరెన్స్ అనేది తప్పనిసరిగా ప్రభుత్వం చట్టం చేయాలి మెడికల్ ఇన్సూరెన్స్ లు వెహికల్ ఇన్సూరెన్స్ లు ప్రతి ఒక్కరు తీసుకొని ఇన్సూరెన్స్ నష్టపరియారానికి హెల్ప్ గా కంపెనీ ముందంజంగా వేయాలని ప్రతి కంపెనీ కూడా కస్టమర్ ను దేవుడుగా చూడాలని డి.గోపాల్ నారాయణ వివరించారు.

# మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని కలిసిన కోనాల రామకృష్ణారెడ్డి



నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి ఆగస్టు 13 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం: బలభద్రపురం గ్రామానికి చెందిన అనపర్తి నియోజకవర్గ వై ఎస్ ఆర్ సి పి నాయకుడు కోనాల రామకృష్ణారెడ్డి తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వైఎస్ఆర్సిపి అభిమాని కోరుకునేది ఒక్కసారైనా తమ అభిమాన నాయకుడు జగనన్న కలవాలన్నదేనని,ఈ అవకాశం తనకు దక్కడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఈ అవకాశం కల్పించిన అనపర్తి మాజీ శాసనసభ్యులు డాక్టర్.సత్తి సూర్యనారాయణ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, జగని కలవడం చాలా ఆనందంగా ఉందని అతను ఎంతో ఆప్యాయంగా పలకరించారని ప్రస్తుత నియోజకవర్గ రాజకీయ పరిస్థితుల గురించి అడిగి తెలుసుకున్నారని తెలియజేశారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**- డాక్టర్ నాగం తిరుపతిరెడ్డి విజన్ గ్రూప్ చైర్మన్**



రేవల్లి మండలం రిపోర్టర్ ఆగస్ట్ 13 (నిజం చెపుతాం)రేవల్లి మండల్ నాగపూర్ గ్రామానికి చెందిన జక్క కర్రన్న భార్య జక్కా బుచ్చమ్మ అనారోగ్యం కారణంగా చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న డాక్టర్ నాగం తిరుపతిరెడ్డి విజన్ గ్రూప్ చైర్మన్ 10,000 రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. నాగం తిరుపతిరెడ్డి ఆదేశాల మేరకు వారి కుటుంబానికి అందజేసిన నాగరాజు మాజీ సర్పంచ్.

# దిష్టిబొమ్మలు కాల్చడం కాదు బహిరంగ చర్చకు రావాలి





**- బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్టు 13 (నిజం చెపుతాం)ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం శవయాత్ర నిర్వహించిన కాంగ్రెస్ నాయకుల వైఖరిని ఖండిస్తూ బిజెపి పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం శవయాత్ర కార్యక్రమం చేపట్టగా అకారణంగా అక్రమంగా జిల్లా పోలీసు శాఖ పెద్ద ఎత్తున బిజెపి జిల్లా ఆఫీసు పై దాడి చేసి ఆఫీసుకు తాళం వేసి కార్యకర్తలను చెల్లాచెదురు చేయడాన్ని నిరసిస్తూ జిల్లా పార్టీ కార్యాలయం నుండి స్థానిక రాజీవ్ చౌరస్తా వరకు నిరసన ర్యాలీ అనంతరం ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ మాట్లాడుతూ సోమవారం వనపర్తిలో కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి దిష్టిబొమ్మకు శవయాత్ర,దగ్ధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి ప్రధానమంత్రిగా 25 ఏళ్ల సుదీర్ఘ రాజకీయ అనుభవం అవినీతి రహిత పాలన అందిస్తున్న నరేంద్ర మోడీ గారిని ప్రతిపక్ష నేతలు అభిమానించడం నచ్చని కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ సోనియా గాంధీ పన్నిన కుట్రలో భాగంగా రాష్ట్ర పీసీసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆదేశాలతోనే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి రాజీవ్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి మోదీ గారి దిష్టిబొమ్మను దహనం చేయడం దేశద్రోహ చర్య కిందికి వస్తుందని కాంగ్రెస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే ఓట్ల చోరీ ఈవీఎం లేదా వనపర్తి అభివృద్ధి ఏదైనా బహిరంగ చర్చకు రావాలని వనపర్తి రాజకీయాల్లో శాంతిభద్రతల సమస్యలు నాయకుల మధ్య గ్రూపు తగాదాలు గతంలో లేవని కానీ నేడు వివిధ పార్టీల నుండి కాంగ్రెస్లో చేరిన కొత్త బిచ్చగాళ్లు నాయకుల మధ్య పార్టీల మధ్య తగవులు పెట్టడానికి చూస్తున్నారని మీరు దిష్టిబొమ్మల దగ్ధం చేయవచ్చు బీజేపీ తలుచుకుంటే మీ ఇంటి ముందు వచ్చి మీతో బాహాబాహీకి కూడా సిద్ధంగా ఉంటుందని విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని హెచ్చరించారు.సోమవారం జరిగిన సంఘటనపై జిల్లా ఎస్పీ రావుల గిరిధర్, ఐపీఎస్ స్పందించి సాక్షాత్తు ప్రధానమంత్రి దిష్టిబొమ్మకు జిల్లా కేంద్రంలో అర్ధ కిలోమీటర్ పొడవున శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ దహనం చేశారని, ఆధునిక టెక్నాలజీలో సీసీ కెమెరాల ద్వారా జిల్లా వ్యాప్తంగా జరిగే సంఘటనలను కంట్రోల్ సెంటర్ ద్వారా నిరంతరం పర్యవేక్షించే పోలీసు డిపార్ట్మెంట్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసు నుండి అత్యంత రద్దీగా ఉండే రాజీవ్ చౌరస్తా వరకు శవయాత్ర నిర్వహిస్తుంటే దానిని ఆపకపోవడం ఇంటెలిజెన్స్ వ్యవస్థ వైఫల్యమేనని జరిగిన వ్యవహారంపై సుమోటోగా ఎస్పీ విచారణ జరిపించి బాధ్యులపై బాధ్యులను శిక్షించాలని అదేవిధంగా కాంగ్రెస్ నాయకులపై దేశ ద్రోహం కింద కేసులు పెట్టి జైలుకు పంపించాలని లేని పక్షంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది ఎన్. రామచంద్ర రావు సలహాలు సూచనలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు న్యాయస్థానాలలో ఫిర్యాదులు చేసి దిష్టిబొమ్మ దగ్ధం కేసులో నిందితులకు శిక్షపడే దాక పోరాటం చేస్తామని తెలియజేశారు.బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కల రామన్ గౌడ్ కోశాధికారి భాసెట్టి శీను మోర్చాల రాష్ట్ర నాయకులు కదిరే మధు అలివేలమ్మ మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధ అధికార ప్రతినిధులు పెద్ది రాజు గ గజరాజుల తిరుమలేష్ జిల్లా కౌన్సిల్ సభ్యులు గోపీనాథ్ యాదవ్ కాటమోని కృష్ణ గౌడ్ డి.నారాయణ, పోగు సుబ్రహ్మణ్యం జంగం సురేందర్ వెంకటేష్ నాయుడు పట్టణ ప్రధాన కార్యదర్శి దంతోజు నవీన్ నల్లవతుల అరవింద్ ఉపాధ్యక్షులు ఉపేందర్ యాదవ్ కోశాధికారి కూన శ్రీకాంత్ కార్యదర్శులు కడమంచి శివ అశ్విని పవన్ కే చంద్రశేఖర్ గోవింద్ చిన్న రాయుడు యువమోర్చా పట్టణ అధ్యక్షుడు మండల రాజు పాల్గొన్నారు.

# జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో అక్షరాంధ్ర కార్యక్రమం



కాకినాడ, ఆగస్టు 13 (నిజం ప్రతినిధి): జిల్లా వయోజన విద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో అక్షరాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ తరగతి జరిగింది. జిల్లా వయోజన విద్య శాఖ ఉపసంచాలకులు పసుపులేటి పోశయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు, డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, మెప్మా పీడీ బి. ప్రియంవద, కాకినాడ నగరపాలక సంస్థ టిపిఆర్ఓ శైలజ, ఇతర వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరై అక్షరఆంధ్రా కార్యక్రమంలో కాకినాడ జిల్లాలోని వయోజనులను నూరు శాతం అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అందరూ ప్రతిజ్ఞ చేశారు. అక్షరాంధ్ర కార్యక్రమం కాకినాడ జిల్లాలో విజయవంతంగా నిర్వహించేందుకు చేపట్టాల్సిన చర్యలను, నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవడానికి అధికారులు..కింద స్థాయి ఉ ద్యోగులు చేయవలసిన కార్యకలాపాలపై దిశానిర్దేశం చేయడం జరిగిందని వయోజన విద్య శాఖ ఉపసంచాలకులు పోశయ్య తెలిపారు. కాకినాడ జిల్లాను అక్షరాంధ్ర కార్యక్రమంలో మొదటి స్థానంలో నిలిపేందుకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో డీఎల్డీవో అన్నమణి, డీఆర్డిఏ నుంచి అశోక్ భరత్, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారీ నిర్మూలించాలి







కాకినాడ, ఆగస్టు 13 (నిజం ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం నాటుసారాను నిర్మూలించి, సారా రహిత రాష్ట్రంగా మార్చడానికి ఉద్దేశించినటువంటి నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా, బుధవారం ప్రొఫెషన్ మరియు ఎక్సైజ్ శాఖ డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ ఆదేశాల మేరకు, డిప్యూటీ కమిషనర్ డి.చైతన్య మురళి మరియు అసిస్టెంట్ కమిషనర్ వి.రేణుక మరియు ఈ ఎస్ కె.కృష్ణకుమారి వారి సూచనల మేరకు ఎస్ టి ఎఫ్ ఈ ఎస్ దేవదత్ గారు మరియు అండ్ ఫోర్స్ మెంట్ ఏ ఈ ఎస్ వి.రామకృష్ణ పర్యవేక్షణలో ఎన్ఫోర్స్మెంట్ టీం, ఈఎస్టిఎఫ్ టీం, తుని ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ టీం మరియు తుని పోలీస్ టీం వారితో కలిపి తొండంగి మండలములో 6 గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించడమైనది. ఈ దాడులలో నాటు సారాయి కాయడానికి ఉపయోగించే 1900 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి, 2 కేసులు నమోదు చేసి, ఒక కేసులో ఈ నేరానికి పాల్పడుతున్న ఒక ముద్దాయిని గుర్తించడమైనది. ఈ సందర్భంగా నాటు సారాయి కాచిన, కలిగి ఉన్న, అమ్మినా నేరము కనుక ప్రభుత్వం చేపడుతున్న ఈ నవోదయం 2.0 కార్యక్రమానికి అందరూ సహకరించి నాటు సారా నిర్మూలనలో భాగంగా మన జిల్లాని నాటు సారా లేని జిల్లాగా చేయడానికి అందరూ సహకరించవలసిందిగా డిప్యూటీ కమిషనర్ మరియు అసిస్టెంట్ కమిషనర్ కోరి ఉన్నారు.

# వివాహానికి హాజరైన మాజీ పార్లమెంట్ సభ్యులు రావుల



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో ఆగస్ట్ 13 (నిజం చెపుతాం) శ్రీ కె.వి.యం.ఆర్. ఫ్రైడ్ గార్డెన్ నర్సింగ్, ఉస్మాన్ సాగర్ రోడ్ హైదరాబాద్ లో జరిగిన రిటైర్డ్ టీచర్ పలుస శంకర్ గౌడ్ శైలజ దంపతుల కుమారుడు చి: సాయి పృధ్వి గౌడ్ వివాహం చి:ల:సౌ: మధురిమతో నేడు ఘనంగా జరిగింది,ఇట్టి వివాహానికి మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు, వారికి వివాహ శుభాకాంక్షలు తెలిపారు, వారితోపాటు వనపర్తి జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ జి.వామన్ గౌడ్ గారు, వనపర్తి మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఉంగ్లం తిరుమల్ నాయుడు, కాగితాలగిరి, విజయ్ సాగర్ టిచర్,మధు గౌడ్,రవి నాయుడు తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన వారిలో ఉన్నారు.

# గాజులదిన్నె ప్రాజెక్టును ప్రత్యక్షంగా పరిశీలించిన సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్



ఆదోని/ఆగస్టు13:(నిజం న్యూస్)ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ బుదవారం గాజులదిన్నె ప్రాజెక్టును సందర్శించి సమగ్రంగా తనిఖీ చేశారు. ప్రాజెక్టు గేట్ల పనితీరు, నీటి మట్టం స్థాయి, నిల్వ సామర్థ్యం, ప్రవాహ నియంత్రణ వ్యవస్థ, భద్రతా పనితీరు పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత ఇరిగేషన్ శాఖాధికారుల నుండి ప్రాజెక్టు ప్రస్తుత పరిస్థితి, గేట్ల, మరియు వివిధ మరమ్మత్తులు, ప్రస్తుతం వర్షాల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అత్యవసర ప్రణాళికలపై పూర్తి నివేదిక తీసుకున్నారు. ప్రాజెక్టు వద్ద భద్రతా ప్రమాణాలు కచ్చితంగా పాటించడంతో పాటు, పక్క గ్రామాల ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రాజెక్టు పరిసరాల్లో శుభ్రత, పర్యావరణ సంరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైతే వెంటనే మరమ్మత్తు పనులు చేపట్టాలని ఆయన సూచించారు. వరద నియంత్రణ చర్యలలో ఎలాంటి నిర్లక్ష్యం జరగకూడదని అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే నీటి సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేశ్వరి, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.